

వైఎస్ జగన్‌ది రాక్షస మనస్తత్వం : మంత్రి నారా లోకేష్ ఆగ్రహం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక




ఇజ్రాయేల్, లెబనాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి..


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04   సంచిక : 50   ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08,   శుక్రవారం 17-04-2026   సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

- తిరుమల కొండపై ఓ మోస్తరు రద్దీ
- భక్తులతో నిండిన 18 కంపార్ట్‌మెంట్లు
- నిన్న శ్రీవారిని దర్శించుకున్న 77,077 మంది భక్తులు
- హుండీ ద్వారా రూ.3.47 కోట్ల ఆదాయం



తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ ఓ మోస్తరుగా కొనసాగుతోంది. టైమ్ స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్ డీ) టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 8 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం నాటికి, తిరుమలలోని వైకుంఠం క్యూ - మిగతా 2 లో

## అశోకచక్రం ప్రదర్శనకు సంబంధించిన పిటిషన్ పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

- వారణాసిలోని ఒక కూడలిలో ఏర్పాటు చేసిన అశోకచక్రంను ఉదహరించిన పిటిషనర్
- సమాజానికి ఉపయోగపడే అంశాలను కోర్టు ముందుకు తీసుకురావాలన్న ధర్మాసనం
- ఇలాంటి అంశాలపై భావోద్వేగాలకు లోను కావాల్సిన అవసరం లేదని వ్యాఖ్య



జాతీయ పతాకంపై ఉండే అశోక చక్రంను ఎలా ప్రదర్శించాలనే దానిపై దాఖలైన ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇలాంటి అంశాలపై భావోద్వేగాలకు లోనుకావాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను ధర్మాసనం కొట్టేసింది. - మిగతా 2 లో

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో మరింత పెరగనున్న ఎండలు మేడ్చల్, హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయటకు వెళ్లొద్దంటున్న వైద్య నిపుణులు తెలంగాణలో భానుడు భగభగలాడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో వాతావరణ శాఖ అత్యంత కీలకమైన హెచ్చరికలను జారీ చేసింది. ముఖ్యంగా నేడు, రేపు - మిగతా 2 లో

## రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



- తనపై నమ్మకంతో కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందన్న నరేందర్ రెడ్డి
- తెలంగాణ హక్కులపై సభలో పోరాటం చేస్తానని వెల్లడి
- ప్రమాణ స్వీకారం చేసిన కొత్తగా ఎన్నికైన సభ్యులు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేం నరేందర్ రెడ్డి ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. - మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

### లోక్ సభలో తేజస్వీ సూర్య



డీలిమిటేషన్‌కు జీఎస్‌డీపీని ముడిపెట్టడం మూర్ఖత్వమన్న తేజస్వీ సూర్య నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని హామీ ఏపీ, తెలంగాణలను కాంగ్రెస్ విభజించిన తీరు బ్రిటిష్ కంటే దారుణంగా ఉందని వ్యాఖ్య కాంగ్రెస్ చేసిన విభజన కారణంగా ఏపీ, తెలంగాణ మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం ఉందన్న ఎంపీ డీలిమిటేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని, ఆయన చెబుతున్నది విని తెలంగాణ ప్రజలు కూడా నవ్వుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వీ - మిగతా 2 లో

# డీ లిమిటేషన్ వల్ల దక్షిణాదికి వచ్చే నష్టమేంటి..?

- ఈ బిల్లుకు ఎవరు అనుకూలం..ఎవరు వ్యతిరేకం..
- లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనతో తలెత్తే రాజకీయ పరిణామాలు...
- దక్షిణాది రాష్ట్రాలకు సవాలు విసురుతున్నాయి.
- దేశవ్యాప్తంగా నియోజవర్గాల పునర్విభజన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- దీంతో 543 లోక్ సభ స్థానాలను 850 లోక్ సభస్థానాలుకు పెరగనున్నాయి.




లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు ప్రమాదం పొంచి ఉందని రాజకీయ పక్షాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్స్ తో పాటు చేపట్టదలచుకున్న డీ లిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు వచ్చే నష్టమేంటి? ఏయే రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి? డీ లిమిటేషన్ ను ఎవరు

## కర్నూలు ప్రమాద బాధితులకు పరిహారం

# ప్రకటించిన ప్రధాని మోదీ

- మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం, 8 మంది మృతి
- మృతులంతా కర్ణాటకకు చెందిన యాత్రికులుగా గుర్తింపు
- ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేల సాయం



కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు,

## 40ఏళ్లుగా ఇజ్రాయెల్ యుద్ధం కోసం ప్రయత్నిస్తోంది



- ఇప్పుడు అమెరికాను ఒప్పించగలిగింది: ఇరాన్
- నెతన్యాహూ దశాబ్దాలుగా ఇరాన్‌పై యుద్ధానికి ప్రయత్నించారని ఆరోపణ
- అమెరికా-ఇజ్రాయెల్ చర్యలపై ఇరాన్ ప్రతినిధి తీవ్ర విమర్శలు
- చర్చలు సీరియస్‌గా జరగలేదని వ్యాఖ్య

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఇరాన్ సుప్రీం లీడర్ భారత ప్రతినిధి డా. అబ్దుల్ మజీద్ - మిగతా 2 లో

## కీలక బిల్లులపై సుదీర్ఘ చర్చ

### రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్



మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులు లోక్‌సభలో ప్రవేశం బిల్లులపై 18 గంటల పాటు చర్చ జరిపేందుకు స్పీకర్ అంగీకారం రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటన బిల్లు ప్రవేశపెట్టే దశలోనే డివిజన్

### అండమాన్‌లో మునిగిన పడవ

## 250 మంది గల్లంతు

### అండమాన్ సముద్రంలో ఘటన



అండమాన్ సముద్రంలో విషాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులను తీసుకుని వస్తున్న పడవ బోల్తాపడిన ఘటనలో 250 మంది గల్లంతయ్యారు. రెఫ్యూజీస్ అండ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ యూఎన్ హై కమిషనర్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. దక్షిణ బంగ్లాదేశ్‌లోని టెక్నాఫ్ నుంచి మలేషియాకు 250 మంది పురుషులు, మహిళలు, పిల్లలతో కిక్కిరిసి వస్తున్న ఒక పడవ ప్రతికూల వాతావరణం, ఓవర్‌లోడ్ కారణంగా - మిగతా 2 లో

## పిఠాపురానికి 'సెలక్షన్ గ్రేడ్' హోదా

### పవన్ చొరవతో కీలక నిర్ణయం



- సెకండ్ గ్రేడ్ నుంచి అప్‌గ్రేడ్ చేస్తూ అధికారికంగా ఉత్తర్వుల జారీ
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో వేగంగా పూర్తయిన ప్రక్రియ
- హోదా పెంపుతో పెరగనున్న నిధులు.. మెరుగవనున్న మౌలిక వసతులు
- త్వరలో కమిషనర్‌గా గ్రూప్-1 స్థాయి అధికారి నియామకం

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి - మిగతా 2 లో

## ఇదేం రాక్షస మనస్తత్వం?

### జగన్‌పై మంత్రి లోకేశ్ ఫైర్



- వైసీపీ, జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే తరిమేస్తామనడం రాక్షస మనస్తత్వం అంటూ చురక
- మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్న
- తల్లిని, చెల్లిని గెంటేశారంటూ పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ప్రతిపక్ష వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్రానికి మంచి చేసే కంపెనీలు వస్తుంటే - మిగతా 2 లో

## ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం

# బంపర్ గిఫ్ట్

- త్వరలో వారి బ్యాంక్ అకౌంట్‌ల్లోకి రూ. 20 వేలు!
- ఏపీలోని కూటమి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.
- అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది.



ఇందులో భాగంగా రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అర్హత కలిగిన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రతీయేటా

# తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**మొదటిపేజీ తరువాయి –** ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీల వరకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే ప్రమాదం ఉంది. ఆరెంజ్ హెచ్చరికలు ఉన్న జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే తలపాగా, గొడుగు వంటివి వినియోగించాలని, డీహైడ్రేషన్ కాకుండా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని హితవు పలుకుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎండల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

**మొదటిపేజీ తరువాయి –** సూర్య అన్నారు. రాష్ట్రాల జీఎస్‌డీపీ ఆధారంగా లోక్ సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. సీట్ల పెంపునకు, జీఎస్‌డీపీ ముడిపెట్టాలన్న తెలంగాణ సీఎం సలహా అత్యంత మూర్ఖంగా ఉందని అన్నారు. అసలు ఆయనకు ఆ సలహా ఎవరిచ్చారో కానీ అందరూ నవ్వుతున్నారని చురక అంటించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విపక్ష పార్టీలు, దక్షిణాది పార్టీల వ్యాఖ్యలను సూర్య తప్పుబట్టారు. డీలిమిటేషన్‌పై విపక్షాల వాదన అర్థరహితంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయం అనేది ప్రతి సంవత్సరం మారుతుందని తెలిపారు. దానిని డీలిమిటేషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆదాయం ప్రకారం ఓట్లు లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వవలసి వస్తుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లును పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడానికే చూస్తున్నాయని అన్నారు. డీలిమిటేషన్‌ను సాకుగా చూపి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా అమలు చేద్దామంటే విపక్షాలు యూటర్న్ తీసుకుంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ నాడు అత్యంత దారుణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను విభజించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన విభజన బ్రిటిష్ వారి కంటే దారుణంగా ఉందని అన్నారు. ఏపీ, తెలంగాణ విభజనను కాంగ్రెస్ పాకిస్థాన్, భారత్ విభజనతో పోల్చారు. విభజన సమయంలో కాంగ్రెస్ అనుసరించిన విధానం వల్ల రెండు రాష్ట్రాల మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం నెలకొందని అన్నారు.

# తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

**మొదటిపేజీ తరువాయి –** కాంప్లెక్స్‌లోని 18 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండి ఉన్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. నిన్న (ఏప్రిల్ 15) ఒక్కరోజే 77,077 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. 27,241 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.3.47 కోట్ల ఆదాయం లభించింది.

# రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**మొదటిపేజీ తరువాయి –** ఇటీవల పలువురు నేతలు రాజ్యసభకు ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, వేం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమస్యలు, రాష్ట్ర హక్కులు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి పార్లమెంటులో పోరాటం చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల వికాసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, తెలంగాణ నుంచి ఎన్నికైన మరో కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ తదితరులు కూడా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

# అశోకచక్రం ప్రదర్శనకు సంబంధించిన పిటిషన్ పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి –** వారణాసిలోని ఒక కూడలిలో ఏర్పాటు చేసిన అశోక చక్రాన్ని ఉదాహరణగా చూపుతూ సచిన్ గుప్తా అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తీరుపై ధర్మాసనం కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. "సమాజానికి ఉపయోగపడే, నిర్మాణాత్మకమైన అంశాలను కోర్టు ముందుకు తీసుకురావచ్చు కదా" అని సూచించింది. మీ ఆలోచన మంచిదే అయినప్పటికీ, ఇలాంటి సాంకేతిక అంశాలపై తొలుత సంబంధిత అధికారులతో చర్చించాలని, వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలని హితవు పలికింది. ఇదే సందర్భంలో న్యాయవాది సచిన్ గుప్తా దాఖలు చేసిన మరికొన్ని పిటిషన్ల అంశం కూడా చర్చకు వచ్చింది. గతంలో ఆయన దాఖలు చేసిన 25 పిటిషన్లు ఆధారరహితంగా ఉన్నాయని కోర్టు భావించడంతో వాటిని ఆయన ఉపసంహరించుకున్నారు. తాజాగా ఆయన మరో 47 పిటిషన్లను దాఖలు చేయగా, వాటిలో అర్థరహితంగా ఉన్నవాటిని విత్‌డ్రా చేసుకోవాలని ధర్మాసనం సూచించింది. దీనికి అంగీకరించిన సచిన్ గుప్తా, కోర్టు అనుమతితో ఆ పిటిషన్లను వెనక్కి తీసుకుంటానని ధర్మాసనానికి తెలిపారు. "తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి ఇచ్చే గౌరవం" అంటూ కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.c

# కర్నూలు ప్రమాద బాధితులకు పరిహారం ప్రకటించిన ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి –** గాయపడిన వారికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది. గురువారం తెల్లవారుజామున మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటకలోని చిక్‌మంగళూరు నుంచి యాత్రికులతో వస్తున్న బొలెరో వాహనం, ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా, మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. దీంతో మృతుల సంఖ్య 8కి చేరింది. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, బొలెరో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇదేం రాక్షస మనస్తత్వం?

**మొదటిపేజీ తరువాయి –** అడ్డుకోవడం దుర్మార్గమని, ఇది సైకోయిజం తప్ప మరొకటి కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. దేశ రక్షణకు ఉపయోగపడే అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తుంటే స్వాగతించాల్సింది పోయి, తరిమేస్తామనడం ఎలాంటి మనస్తత్వమని లోకేశ్ ప్రశ్నించారు. ఈ కంపెనీ ద్వారా మత్స్యకారుల పిల్లలకు వెయ్యికి పైగా ఉద్యోగాలు వస్తాయంటే ఆనందించకుండా అడ్డుకుంటాననడం రాక్షస మనస్తత్వమే అవుతుందని అన్నారు. ఇదే క్రమంలో ఆయన జగన్‌పై పరోక్షంగా వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. "తల్లిని తరిమేశారు, చెల్లిని గెంటేశారు. దైవం అంటే భక్తి లేదు. దేశం అంటే ద్వేషం. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసంతో రప్పా రప్పా నరుకుతాం, అమరావతిని మార్చేస్తాం, కట్టినవన్నీ కూల్చేస్తాం, కంపెనీలన్నీ వెళ్లగొడతాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్ మోహన్ రెడ్డి గారూ!" అని తన పోస్టులో లోకేశ్ నిలదీశారు. ప్రతిపక్షం తీరును ఆయన 'సైకోయిజం'గా అభివర్ణించారు.

# అండమాన్‌లో మునిగిన పడవ.. 250 మంది గల్లంతు

**మొదటిపేజీ తరువాయి –**అండమాన్ సముద్రంలో మునిగిపోయింది. దీంతో అందులోని వారందరూ గల్లంతయ్యారు. ప్రతి ఏడాది వేలాది మంది రోహింగ్యాలు, మయన్మార్‌కు చెంది న ముస్లిం మైనారిటీలు హింసకు గురవుతూ, అణచివేత నుంచి తప్పించుకోవడానికి ప్రమాదకరమైన సముద్ర ప్రయాణాలు చేసి వేరే ప్రాంతాలకు తరలిపోతుంటారు. చాలామంది కాక్స్ బజార్‌లోని రద్దీగా ఉండే శరణార్థి శిబిరాల నుంచి పారిపోతారు. ఇక్కడ మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి తప్పించుకున్న 10 లక్షల మంది కంటే ఎక్కువ మంది ప్రజలు దుర్భర పరిస్థితుల్లో నివసిస్తున్నారు.

# పిఠాపురానికి 'సెలక్షన్ గ్రేడ్' హోదా

**మొదటిపేజీ తరువాయి –** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పిఠాపురం మున్సిపాలిటీని సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ హోదా పెంపుతో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం కానుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలుస్తోంది. పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్, ప్రత్యేక అధికారి పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించింది. 2021 నుంచి 2025 వరకు మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాల రికార్డులను సమీక్షించిన అనంతరం, సెలక్షన్ గ్రేడ్‌కు అర్హత ఉందని నిర్ధారించి ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా రూ.8 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీలకు సెలక్షన్ గ్రేడ్ హోదా కల్పిస్తారు. ఈ హోదా పెంపుతో పిఠాపురం అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఇకపై గ్రూప్-1 స్థాయి అధికారి కమిషనర్‌గా బాధ్యతలు చేపడతారు. మున్సిపాలిటీలో ఉద్యోగుల సంఖ్య పెరగడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక నిధులు భారీగా అందనున్నాయి. తద్వారా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. 1957లో మున్సిపాలిటీగా ఏర్పడిన పిఠాపురం, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పాదగయ క్షేత్రం, కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా దేవి శక్తిపీఠం, శ్రీపాద వల్లభుల ఆలయాలకు దేశవ్యాప్తంగా భక్తులు వస్తుంటారు. పెరిగిన జనాభా, భక్తుల రద్దీతో మున్సిపాలిటీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఇటీవల కాలంలో పిఠాపురం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే 'పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ' (పీఏడీఏ)ని ఏర్పాటు చేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్' పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ.37.25 కోట్లు మంజూరు చేయడం గమనార్హం. ఇప్పుడు మున్సిపాలిటీ హోదా పెంపుతో అభివృద్ధి మరింత ఊపందుకోనుంది.

# 40ఏళ్లుగా ఇజ్రాయెల్ యుద్ధం కోసం ప్రయత్నిస్తోంది

**మొదటిపేజీ తరువాయి –** హకీమ్ ఇలాహీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితిని వ్యక్తిగత యుద్ధంగా అభివర్ణిస్తూ, ఇజ్రాయెల్ నాయకత్వం చాలా కాలంగా ఇరాన్‌పై సైనిక చర్యలకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బుధవారం జైపూర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ దశాబ్దాలుగా ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించాలని కోరుకున్నారని తెలిపారు.

## వ్యక్తిగత యుద్ధంగా భావిస్తున్నాం!

'ఇజ్రాయెల్ ప్రధాని గత 40 ఏళ్లుగా ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్నారు. అయితే గతంలో అమెరికా అధ్యక్షులను ఒప్పించలేకపోయారు. ఈసారి మాత్రం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఒప్పించగలిగారు. అందుకే ఈ యుద్ధాన్ని వ్యక్తిగత యుద్ధంగా మేము భావిస్తున్నాం' అని ఇలాహీ వ్యాఖ్యానించారు.

## 40 రోజుల్లో వారు ఏ లక్ష్యాన్నీ సాధించలేకపోయారు!

ప్రస్తుత ఘర్షణలో అమెరికా--ఇజ్రాయెల్ కూటమి వ్యవహారశైలిపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభం నుంచే చర్చలపై వారు నిజాయితీగా లేరని ఇరాన్ భావించిందని చెప్పారు. "వారు చర్చలకు సీరియస్‌గా లేరని మేము మొదటి నుంచే చెప్పాము. మా దేశంపై దాడులు చేశారు. పౌరులను చంపారు. ఇళ్లు, ఆస్పత్రులు, విశ్వవిద్యాలయాలు వంటి ప్రజా వనరులను ధ్వంసం చేశారు. కానీ 40 రోజుల్లో వారు ఏ లక్ష్యాన్నీ సాధించలేకపోయారు" అని అన్నారు. యుద్ధం ద్వారా సాధించలేని లక్ష్యాలను చర్చల ద్వారా సాధించాలనే ప్రయత్నం జరుగుతోందని కూడా ఇలాహీ పేర్కొన్నారు. 'యుద్ధంతో సాధించలేనిదాన్ని చర్చల ద్వారా సాధించాలని వారు ప్రయత్నించారు. కానీ అది కూడా సాధ్యం కాదని వారికి అర్థమైంది. వారు ప్రతి విషయాన్ని వ్యాపారంలా చూస్తున్నారు' అని విమర్శించారు.

## భారత్-- ఇరాన్ సంబంధాలు మరింత లోతుగా!

ఇక భారత్- ఇరాన్ సంబంధాలపై కూడా ఆయన సానుకూల వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వేల ఏళ్ల చరిత్ర, సాంస్కృతిక అనుబంధం ఉందని గుర్తుచేశారు. 'భారత్‌తో మా సంబంధాలు 5,000 సంవత్సరాల సాంస్కృతిక, విద్యా, తత్వశాస్త్ర సంబంధాలపై ఆధారపడి ఉన్నాయి. ఇది సాధారణ దౌత్య సంబంధం కాదు, నాగరికతల మధ్య బంధం. ఈ యుద్ధం తర్వాత భారత్-- ఇరాన్ సంబంధాలు మరింత బలపడతాయి, మరింత లోతుగా మారతాయి' అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు సైనిక చర్యలు జరుగుతుండగా, మరోవైపు గోప్య చర్చలు కూడా సాగుతున్నట్లు సమాచారం. అంతర్జాతీయ వర్గాలు పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించాలని పిలుపునిస్తున్నాయి. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘర్ ఖలీబాఫ్ కూడా ఈ పరిణామాలపై స్పందించారు. లెబనాన్‌లో పూర్తి కాల్పుల విరమణ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. హిజ్బుల్లా పోరాటం, ప్రతిఘటన శక్తుల ఐక్యత కారణంగా ఈ పరిస్థితి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ఇది ఒక తప్పు నిర్ణయం!

'లెబనాన్‌లో సమగ్ర కాల్పుల విరమణ స్థిరపడటానికి ప్రతిఘటన శక్తుల పట్టుదల కీలకం. యుద్ధంలో కానీ, కాల్పుల విరమణలో కానీ ఇరాన్ మరియు ప్రతిఘటన శక్తులు ఒకటే' అని ఖలీబాఫ్ వ్యాఖ్యానించారు. అమెరికాపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. 'ఇజ్రాయెల్‌కు ప్రాధాన్యం ఇచ్చే విధానాన్ని అమెరికా విడిచిపెట్టాలి. ఇది ఒక తప్పు నిర్ణయం' అని హెచ్చరించారు. మొత్తంగా, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గే సూచనలు కనిపించకపోయినా, దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రతినిధుల వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.

# డీ లిమిటేషన్ వల్ల దక్షిణాదికి వచ్చే నష్టమేంటి..?

వ్యతిరేకిస్తున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దేశ వ్యాప్తంగా లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనకు శ్రీకారం చుట్టబోతున్నారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టడంతో మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజనకు సభ్యులు ఆమోదించడంతో అన్ని రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాలు పెరగనున్నాయి. జనాభా ప్రాతిపదికన చట్టసభలకు సంబంధించిన సీట్ల పెంపుదల, రిజర్వేషన్ల విధానంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పార్లమెంటు ఆమోదంతో దేశంలోఉన్న 543 లోక్ సభ స్థానాల సంఖ్య 850కి పెరిగే అవకాశాలున్నాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 స్థానాలు, 28 రాష్ట్రాల్లో 815 లోక్ సభ స్థానాలు ఏర్పాటు కాబోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో లోక్ సభ నియోజకవర్గాల పెంపుదలకోసం చేపట్టనున్న డీ లిమిటేషన్ ను దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. డీ లిమిటేషన్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి (చీణూ) నిర్ణయం దేశ ప్రయోజనాలకు వరమన్నారు. మహిళా రిజర్వేషన్ తో చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. అలాగే రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో ఉన్న వారికి అవకాశాలు అపారంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తంచేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపుదల ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య తేడా వచ్చే అవకాశం ఉందని తొలినుంచి దక్షిణాది రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. లోక్ సభ స్థానాలను ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతంమేర పెరగబోతున్నాయి. జనాభా నియంత్రణ పాటించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటం వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలను కోల్పోయే అవకాశాలున్నాయిన మదనపడుతున్నాయి. ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం, కేంద్ర నిధులు పెరుగుతాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే జనాభా ప్రాతిపదికన కాకుండా అన్ని రాష్ట్రాలకు ఇపుడున్న స్థానాలకు అదనంగా 50 శాతం పెంచనున్నారు. గతంలో మాదిరే రాజకీయ ప్రాధాన్యత ఉండబోతుంది. ఒక రేవంత్ చెప్పినట్టు జీడీపీ అధారంగా అంటే మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు లభిస్తాయి. కానీ కేంద్రం ఇపుడు సీట్లకు 50 శాతం వల్ల ఎవరికీ పెద్దగా నష్టం లేదనే వాదన చెబుతుంది. ఒక వేళ జనాభా ప్రాతిపదికన అయితే దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న సీట్లు తగ్గే అవకాశాలున్నాయి. డీలిమిటేషన్ వల్ల జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయ అధికారం, కేంద్ర నిధుల పరంగా ప్రయోజనం చేకూరే అవకాశాలు కన్పిస్తున్నాయి. జనాభా లెక్కల ఆధారంగా కేంద్ర నిధుల కేటాయింపు జరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ నిధులు వెళ్తాయని ఆలోచనలో పడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక ఇబ్బందులు తప్పవనే సంకేతాలు రాజకీయ పార్టీల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. జనాభా నియంత్రణ పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, ఇది దేశ సమగ్రతకు మంచిది కాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కానీ ఇందులో ఎలాంటి నిజాలు లేవని రాజకీయ విశ్లేషకులకు చెబుతున్న మాట. ఉత్తర భారత రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళల జనాభా తక్కువగా ఉంది. జనాభా పెరుగుదల శాతమూ తక్కువగా ఉంది. డీలిమిటేషన్ తో తెలుగు రాష్ట్రాలకు లోక్‌సభలో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు అదే పరిస్థితి తలెత్తబోతోంది. జనాభా నియంత్రణ పాటించడంతో ఇపుడు ఈ పరిస్థితి దాపురించిందని రాజకీయ నాయకులు విచారం వ్యక్తంచేస్తున్నారు. దక్షిణభారత దేశంలో 129 లోక్ సభ స్థానాలున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న లోక్ సభ స్థానాల్లో దక్షిణ భారత దేశం 23.75 శాతం సీట్లను కలిగి ఉన్నాయి. తమిళనాడులో 39, కర్ణాటకలో 28, కేరళలో 20, ఆంధ్రప్రదేశ్ లో 25, తెలంగాణలో 17 లోక్ సభ స్థానాలున్నాయి. డీ లిమిటేషన్ తర్వాత 65 లోక్ సభ స్థానాలు పెరిగే అవకాశాలున్నాయి. దేశంలో లోక్ సభ స్థానాలు పెరిగితే... కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకోసం దక్షిణాది రాష్ట్రాల అవసరం పెద్దగా ఉండబోదని, దీంతో నిధుల సాధన ఇబ్బందికరంగా మారే అవకాశాలుంటాయని రాజకీయ పార్టీలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నాయి. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి నియోజకవర్గాల పునర్విభజనపై మాట్లాడి నిర్ణయం తీసుకోకుండా... పునర్విభజనపై ముందుకు వెళ్లొద్దని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల తరఫున కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దక్షిణాది రాష్ట్రాల మాదిరిగా కుటుంబ నియంత్రణకు ఉత్తర భారత రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. అధిక జనాభా కలిగిన ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లు లోక్‌సభలో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా ఎక్కువగా పెంచుకోనున్నాయి. ఈ లెక్కన చూస్తే- పరిపాలన, అభివృద్ధి, జనాభా నియంత్రణ వంటి అంశాల్లో సామర్థ్యం కనబరచిన దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారిందని చెబుతున్నారు. డీలిమిటేషన్ తో లోక్‌సభలో ప్రాతినిధ్యానికీ, రాజకీయ ప్రాధాన్యానికీ కోతపడబోతోందని రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్రం నుంచి తమకు రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా దక్షిణాది రాష్ట్రాలకు తగ్గిపోతుందని చెబుతున్నారు. అభివృద్ధికి అనుకూలమైన విధానాలు రూపొందించే విధంగా కేంద్రంపై ఒత్తిడి చేయగల స్థితిలోనూ దక్షిణాది రాష్ట్రాలకు అవకాశం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేశారు. రాజకీయ పార్టీలతో సంప్రదింపులు లేకుండా చేపట్టే డీలిమిటేషన్ ద్వారా ఉత్తర-దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లే ప్రమాదముందని అనుమానం వ్యక్తంచేశారు. డీలిమిటేషన్ తో అధిక జనాభా గల ఉత్తరాది రాష్ట్రాలకు లోక్‌సభలో సంఖ్యా బలం పెరిగితే, కేంద్రం నుంచి అవి పెద్దయెత్తున నిధులు సాధించుకోగలుగుతాయి. దీంతో దక్షిణ రాష్ట్రాల వాటాలో కోతపడుతుంది. రాజకీయాధికారంతోపాటు ఆర్థికాధికారమూ ఉత్తరాది రాష్ట్రాలకు వరంగా మారుతుంది. అధిక జనాభా గల ఉత్తర రాష్ట్రాలది పైచేయి అయినప్పుడు... సమర్థ పాలనకు, సమగ్ర అభివృద్ధికి పట్టం కట్టిన దక్షిణాది రాష్ట్రాలు వెనకబడిపోతాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. నియోజకవర్గా పునర్విభజనలో జనాభాకే ప్రాముఖ్యం ఇవ్వడం సరికాదనీ... దేశ ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది వాటాను, పరిపాలనా సామర్థ్యాన్ని, అభివృద్ధిలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు గుర్తించాల్సిన అవసరం ఉంది. అసమానతలకు తావులేని విధంగా లోక్‌సభా నియోజకవర్గాల పునర్విభజన జరిగేలా కేంద్ర ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని రాజకీయ పక్షాలు కోరుతున్నాయి. దేశ వ్యాప్తంగా లోక్ సభ నియోజకవర్గా పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. జనాభా నియంత్రణ, పరిపాలన, అభివృద్ధి వంటి విషయాల్లో ముందంజలో ఉన్న రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడేందుకు రాజకీయ ప్రతినిధులు చొరవతీసుకోవాలి. రాజకీయ ప్రాతినిధ్యంలో, ఆర్థికాధికారాల బదిలీలో అన్యాయం జరగదనే విధంగా కేంద్ర ప్రభుత్వంనుంచి భరోసా తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలు ఆశిస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందా? పార్లమెంటులో బలం ఉందని ఏకపక్షనిర్ణయాలతో ముందడుగు వేస్తుందా? నియోజకవర్గ పునర్విభజన ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయో ననే చర్చ సర్వత్రా సాగుతోంది.

# ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం బంపర్ గిఫ్ట్..

**మొదటిపేజీ తరువాయి –**రూ. 20 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది. రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. సముద్రంపైనే ఆధారపడి జీవించే వేలాది మంది మత్స్యకారుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏటా చేపల వేట నిషేధ సమయంలో వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. గతంలో ఉన్న సహాయాన్ని పెంచుతూ ప్రతి అర్హత కలిగిన మత్స్యకార కుటుంబానికి రూ. 20 వేలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. చేపల పునరుత్పత్తి ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు.. సముద్ర సంపదను పరిరక్షించడానికి ప్రతి ఏడాది వేసవిలో 61రోజుల పాటు సముద్రంలో చేపల వేటను ప్రభుత్వం నిషేధించింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు ఈ నిషేధం అమల్లో ఉండనుంది. ఈ 61 రోజుల కాలంలో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది కాకుండా ప్రభుత్వం అర్హులైన మత్స్యకార కుటుంబాలకు రూ. 20 వేల చొప్పున అందజేస్తుంది. 2026 సంవత్సరానికి సంబంధించి ఇవాళ్టి నుంచి అనగా ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు సముద్రంలో చేపల వేటపై నిషేధం అమల్లో ఉంటుంది. దీంతో మత్స్యకారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం త్వరలో రూ. 20 వేలు జమ చేయనుంది. ప్రస్తుతం తీర ప్రాంత గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. అనంతరం మత్స్యశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తిస్తారు. ఎంపికైన వారి జాబితాను అందరికీ తెలిసేలా సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. తుది జాబితా ఖరారైన తరువాత ప్రభుత్వం మత్స్యకారుల కోసం నిధులను విడుదల చేస్తుంది. ఇక ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అర్హులైన మత్స్యకారులు మత్స్యకార గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, బోటుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పత్రాలను సిద్ధం చేసుకోవాలి. 18 నుంచి 60 ఏళ్ల వయస్సు వారు ఈ పథకానికి అర్హులు. మత్స్యశాఖలో నమోదైన యాంత్రీకరణ, మోటరైజ్డ్ లేదా సంప్రదాయ పడవల్లో పనిచేసే కార్మికులు మరియు ఆ పడవ ఓనర్స్ అందరూ ఈ పథకానికి అర్హులు. కాగా గత ఏడాది దాదాపు 1.30 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది.

# కీలక బిల్లులపై సుదీర్ఘ చర్చ..


**మొదటిపేజీ తరువాయి –** ఓటింగ్‌కు పట్టుబట్టిన విపక్షాలు తొలి విడత ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 251, వ్యతిరేకంగా 185 ఓట్లు దేశవ్యాప్తంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు సహా మూడు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లులపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత, రేపు ఓటింగ్ నిర్వహించనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభకు తెలియజేశారు. లోక్‌సభ ముందుకు వచ్చిన ఈ బిల్లుల ప్రాధాన్యత దృష్ట్యా, వాటిపై విస్తృత స్థాయి చర్చ జరగాలని సభ్యులు కోరడంతో చర్చా సమయాన్ని పెంచుతున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు-2026 (మహిళా రిజర్వేషన్), డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026ను సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. ఈ బిల్లులపై 12 గంటల పాటు చర్చ జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిపారు. అయితే, దీనిపై స్పందించిన స్పీకర్ ఓం బిర్లా, చర్చను అవసరమైతే 15 నుంచి 18 గంటల వరకు పొడిగిస్తామని, సభ్యులందరికీ మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. రేపు సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టే దశలోనే సభలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను వ్యతిరేకించి, డివిజన్ (రికార్డెడ్ ఓటింగ్) పద్ధతిలో ఓటింగ్ జరపాలని పట్టుబట్టాయి. సాధారణంగా సభలో మూజువాణి ఓటుతో తీర్మానాలు ఆమోదిస్తుంటారు. కానీ, ఫలితంపై వివాదం తలెత్తినప్పుడు డివిజన్ ఓటింగ్ నిర్వహిస్తారు. ప్రతిపక్షాల డిమాండ్ మేరకు స్పీకర్ డివిజన్ ఓటింగ్‌కు ఆదేశించారు. ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఈ ఓటింగ్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్టు స్పీకర్ ప్రకటించారు. ఈ సంఖ్యలో మార్పులు ఉండొచ్చని కూడా ఆయన సూచించారు. అనంతరం జరిగిన మరో రౌండ్ ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు ఓటు వేయగా, ఎవరూ తటస్థంగా లేకపోవడం గమనార్హం. ఈ ప్రక్రియతో బిల్లుల పరిచయం పూర్తవగా రేపు జరగనున్న ఓటింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

అఖండ భూమి

శుక్రవారం 17-04-2025

# ఎంపీ నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల





**ఆలేరు ఏప్రిల్ 16.(అఖండ భూమి న్యూస్):** ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గురువారం నాడు న్యూఢిల్లీలోని పార్లమెంటు భవనంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఎంపి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ నరేందర్ రెడ్డి భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

## వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన బండ్రు



**ఆలేరు ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గురువారం నాడు పార్లమెంటులో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్ నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం కృషి చేయాలి


విద్యుత్ ఏ ఈ కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్....



**ఆత్మకూర్ యం ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రం నుండి మోత్కూర్, భువనగిరి కి వెళ్లే ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు నిర్మిస్తున్న డబుల్ బెడ్ తారు రోడ్డు కు ఇరువైపులా నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం నాడు విద్యుత్ కార్యాలయంలో ఏఈ ప్రవీణ్ కు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చంద్ర గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నివాసాలకు ఆనుకొని ఉన్న విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాల మధ్య దూరం అధికంగా ఉండడం వలన వైర్లు మనుషులకు అందే స్థాయిలో ఉన్నాయని చెప్పారు. శివాలయం ముందు గల కాలనీలో నూతనంగా నిర్మించిన నివాసాలకు విద్యుత్తు సరఫరా కల్పించాలని కోరారు. డబుల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఏ ఈ ప్రవీణ్ మాట్లాడుతూ నూతన విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసునేవారికి విద్యుత్ సరఫరా దూరం ఎక్కువగా ఉంటే ప్రభుత్వం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. రోడ్డుకు ఇరువైపులా నూతన స్తంభాలు ఏర్పాటుకు అయ్యే ఖర్చును భరిస్తే, సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన విద్యుత్ స్తంభాలకు అయ్యే ఖర్చులను భరిస్తామని సర్పంచ్ ధనలక్ష్మి ఏఈకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టూ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో అరైవ్ -అలైవ్ కార్యక్రమం



**బెల్లంపల్లి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 'అరైవ్‌బిఅలైవ్' -2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహనా సదస్సులో పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి లు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అదేవిదంగా కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు.ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు పోలీసులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,అలాగే పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మెడికల్ కళాశాల సమస్యలపై చలో వరంగల్

రాష్ట్ర మెడికో పేరెంట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పిలుపు...



**భువనగిరి ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ మెడికల్ కళాశాల సమస్యలపై మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో వరంగల్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర మేడికో పేరెంట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గునుగుంట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ లోని కాలోజీ నారాయణరావు ఆరోగ్య యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమంలో యావత్ తెలంగాణ మెడికల్ కళాశాలల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మల్లోజు సత్యనారాయణ చారి ఇచ్చిన పిలుపును చెప్పారు. ప్రైవేటు మెడికల్ కళాశాలలో బి, సి కేటగిరీలలో అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధన ప్రకారం 4,5 సంవత్సరాల ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా ఐదు సంవత్సరాలకు ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. సి కేటగిరిలో ప్రవేశం పొందిన విద్యార్థి నుండి 12 లక్షలు, బి కేటగిరిలో ప్రవేశం పొందిన విద్యార్థుల నుండి ఆరు లక్షల రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. నిబంధనలను తుంగలో తొక్కి అదనంగా 209 కోట్లు వసూలు చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కళాశాల వైఖరి నిరసనగా మెడికల్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల అసోసియేషన్ ఈ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో జరుగుతున్న దోపిడీపై గత వారం తెలంగాణ ఫీజు రెగ్యులేటరీ చైర్మన్ కు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఏ కేటగిరిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సైతం ప్రభుత్వ నిబంధన ప్రకారం 60 వేల రూపాయల ఫీజులను యూనివర్సిటీ తీసుకోవాలని ఉండగా యాజమాన్యం అదనంగా ఒక్కొక్క కళాశాలలో 1,20,000 రూపాయల నుండి 1,50,000 రూపాయల వరకు వసూలు చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాల వైఖరికి నిరసనగా వైద్య విద్యార్థుల తల్లిదండ్రుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న చలో వరంగల్ పిలుపు కు స్పందించి వైద్య కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చండూరులో ఘనంగా 'పోషణ పక్షం' కార్యక్రమం..!



పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం!

**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 'పోషణ పక్షం' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు..పోషకాహారంపై అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో నెలకొన్న పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకగా చేపట్టిందని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్న పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచి.

# గుర్తింపు కోసమే రామచంద్రారెడ్డి ప్రయత్నాలు

ఎమ్మెల్యేకు సవాల్ విసిరే స్థాయి రామచంద్రారెడ్డికి లేదు....

కాంగ్రెస్ నాయకులు....



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** సర్పంచ్‌గా, కనీసం వార్డు సభ్యులుగా గెలవని కల్లూరు రామచంద్రారెడ్డి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్యకు సవాళ్లు విసరడం తగదని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్లు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలోని 324 సర్వే నంబర్‌లో గత 20 సంవత్సరాలుగా అభివృద్ధి, లేఅవుట్ పనులు కొనసాగుతున్నాయని వారు గుర్తు చేశారు. 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నారాయణరావు అనే వ్యక్తి శ్రీని క్రషర్ పేరుతో అదే సర్వే నంబర్‌లో లేఅవుట్, వెంచర్ అభివృద్ధి పనులు నిర్వహించడంతో పాటు 2021 నుండి 2024 వరకు క్రషర్ కార్యకలాపాలు నిర్వహించారని అన్నారు. ఆ క్రషర్‌కు మైనింగ్ అనుమతులు ఎవరు ఇచ్చారో, విద్యుత్ మంజూరు ఎవరు చేశారో చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్‌లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్య నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేయడాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కల్లూరు రామచంద్రారెడ్డికి పూర్తి సమాచారం ఉంటే తేదీ, సమయం, స్థలం నిర్ణయిస్తే, ప్రజల సమక్షంలోనే బహిరంగ చర్చకు తామసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ బహిరంగ చర్చకు అధికారులను, అఖిలపక్ష నాయకులను ఆహ్వానించి బహిరంగ చర్చ నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పునరుద్ధరించారు. గతంలో సక్రమంగా ఉన్న అంశాలు, ఇప్పుడు అక్రమంగా ఎలా మారాయో బహిరంగంగా చర్చలో చర్చిద్దామని అన్నారు. ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను నిరూపించలేకపోతే ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. రాజకీయ అనుభవం లేకుండా, ప్రజా మద్దతు లేకుండా ఇటువంటి ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత జడ్పిటిసి ఎన్నికలలో బొమ్మలరామారం మండలంలో కల్లూరి రామచంద్రారెడ్డి ప్రజా మద్దతు పొందలేకపోయారని గుర్తు చేశారు. ప్రజల మద్దతు పొందలేకపోయిన వ్యక్తి, ఒక ప్రజా ప్రతినిధిపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చల్లూరు క్రషర్ యాజమాన్యం, అనుమతుల విషయాలు సంబంధిత యజమానుల దగ్గరకి వెళ్లి తెలుసుకోవడం మంచిదని అన్నారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆ క్రషర్ ప్రారంభమైన విషయం ప్రజలకు తెలిసిందేనని చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో ఈ క్రషర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారని గుర్తు చేశారు. కనీస రాజకీయ పరిజ్ఞానం లేని వ్యక్తి, నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రజల మద్దతుతో ముందుకు వెళుతుంటే జీర్ణించుకోలేని వ్యక్తులు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని చెరువులు, వాగులు నిండిపోయి ప్రజలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు.అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ఎదుగుతుండటం కొందరికి అసహనంగా మారిందని ఆరోపించారు. ఎమ్మెల్యే పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల విశ్వాసం పొందుతున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తూ, మానసికంగా దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలు, ప్రజల మద్దతుతో విఫలమవుతాయని అన్నారు. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. రామచంద్రారెడ్డి తేదీ నిర్ణయిస్తే, మేము కూడా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రతి సవాలు విసిరారు. వాస్తవాలు ప్రజల ముందుకు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తూ, ప్రజలలో నిలవడం కోసమే కల్లూరి ప్రయత్నాలు

కాంగ్రెస్ నాయకుల ఆరోపణ...



**రాజపేట ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** గత జడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు తిరస్కరించినప్పటికీ ప్రజల మద్దతు పొందేందుకు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుగా చలామణి అవుతున్న కల్లూరి రామచంద్రారెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తే, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామం లో గల 324 సర్వే నెంబర్లు గత 20 సంవత్సరాల నుండి అభివృద్ధి, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగుతున్నాయని అన్నారు. 2019 సంవత్సరంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నారాయణరావు అనే వ్యక్తి శ్రీని క్రషర్ పేరుతో 324 సర్వే నెంబర్లు లేఅవుట్, వెంచర్ అభివృద్ధి పనులను 2021 నుండి 24 వరకు మైనింగ్, క్రషర్ కంపెనీని నడిపియారు అని గుర్తు చేశారు. ఆ క్రషర్ నిర్వాహకులు మైనింగ్ శాఖ అనుమతులను ఎవరు ఇప్పించారో, విద్యుత్ అనుమతి ఎవరి హయాంలో ఇచ్చారో ముందు రామచంద్రారెడ్డి తెలుసుకోవాలని సూచించారు. 2023 డిసెంబర్ లో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఐలయ్య నిత్య ప్రజల మధ్యలో ఉంటూ, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తుంటే, ఒక బలహీన వర్గాల నాయకుడు ఎదుగుతుంటే ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తూ, ప్రజలను గందరగోళానికి గురిచేయాలని కల్లూరి లాంటి వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కల్లూరు కాదు కొల్లూరు రామచంద్రారెడ్డి అని ఈ సందర్భంగా వారు చలోక్తులు విసిరారు. ఎమ్మెల్యే పై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన రామచంద్రారెడ్డి సమయం, తేదీ, స్థలం నిర్ణయిస్తే తామే బహిరంగ చర్చలో పాల్గొని తగిన సమాధానం ఇస్తామని అన్నారు. రామచంద్రారెడ్డి లాంటి వ్యక్తులతో ఎమ్మెల్యే బహిరంగ చర్చలలో పాల్గొనరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పై అసత్యపు కారు పనులు చేసిన రామచంద్రారెడ్డి తన ఆరోపణలు నిరూపించకుంటే ప్రజలే చెప్పుల దండాలు వేసి, అరగుండు కొట్టించి, ఊరేగిస్తారని హెచ్చరించారు. కల్లూరి రామచంద్రారెడ్డి ఎన్ని పార్టీలు మారిన, ఆయనకు ప్రజాప్రతినిధి అయ్యే యోగం లేదని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ పై పోటీ చేసి, ఆయన ఓటమికి కారణం అయిన రామచంద్రారెడ్డి పరోక్షంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతు ఇచ్చిన విషయాన్ని నియోజకవర్గ ప్రజలు మర్చిపోరని అన్నారు. క్రషర్ మిషన్ పై సరైన ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

# మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

దేశ రాజధాని చుట్టూ నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) లోని కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిఐటియు ర్యాలీ....

బిజెపి ప్రభుత్వాలు, పరిశ్రమల యాజమాన్యాల నిర్బంధాలను ఆపాలి....

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి....

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్....









**భువనగిరి ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** దేశ రాజధాని నగరం చుట్టూత నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు తమకు కనీస వేతనాలు చెల్లించాలని, పని గంటలు తగ్గించాలని, ఇతర చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న పోరాటంపై పరిశ్రమల యాజమాన్యాలు, ఆయా రాష్ట్రాల బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న నిర్బంధాన్ని వెంటనే ఆపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నుండి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను నిరసిస్తూ, ఫిబ్రవరి 12న జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అనంతరం నేషనల్ క్యాపిటల్ రీజియన్ లోని పరిశ్రమల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు 8000, 9000 రూపాయల తక్కువ వేతనాలను యాజమాన్యాలు చెల్లిస్తూ రోజుకు 12 నుండి 13 గంటల పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. యాజమాన్యాలు చట్ట ప్రకారం అమలు చేయాల్సిన సౌకర్యాలను సైతం అమలు చేయకపోవడంతో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి దిగారని అన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు స్పందించి, పరిష్కరించాల్సిన యాజమాన్యాలు ఆ రకంగా కృషి చేయకపోగా కార్మికులను అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేస్తూ, సమ్మెను అణచివేయడానికి కుటీల ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. పోరాటంలో ఉన్న కార్మికులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా అరెస్టులు చేసి, జైలలో సుమారు 400 మందిని నిర్బంధించారని చెప్పారు. యాజమాన్యాలు చేస్తున్న నిర్బంధాలను ఖండించకుండా, కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, అధికార యంత్రాంగం యాజమాన్యాలకు దాసోహం అవ్వడం ఎంతవరకు సమంజస్మని ప్రశ్నించారు. ప్రస్తుత మార్కెట్లో పెరిగిన ధరలకు అనుకూలంగా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని దేశంలోని అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేసిన ప్రతి కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా లాంటి రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్ర ప్రభుత్వం ఆజ్ఞకు శిరసా వహిస్తూ ప్రస్తుతం ఉన్న కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తూ, కార్మికుల పట్ల కర్కాశంగా వ్యవహరించడం సమంజసం కాదని అన్నారు. బిజెపి ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంబిస్తున్న దుర్మార్గపు విధానాలను భారత కార్మిక వర్గం ముక్తకన్నంతో పండించాలని పిలుపునిచ్చారు. వెంటనే జైల్లో ఉన్న కార్మికులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరించుకొని, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, కోశాధికారి ఎండి పాషా, తుర్కపల్లి సురేందర్, మాయా కృష్ణ, గౌరిగే సోములు, సిలివేరు రామకుమారి, చెక్క రమేష్, సుబ్బురు సత్యనారాయణ, బూరుగు స్వప్న, పుష్ప, సిహెచ్ శ్రీనివాస్, జన్ని జంగయ్య, చీమకండ్ల శ్రీరాములు, గంధమల్ల మాతయ్య, మంచాల మధు, పోతరాజు జహంగీర్, సయ్యద్ ఉమర్, అప్పం సురేందర్, తూటీ వెంకటేశం, బండారు శ్రావణ్, వడ్డేపల్లి యాదగిరి, ఎస్.కె శ్రీను, పలుగుల మునీశ్వర్ రెడ్డి, జమ్మూ రాజశేఖర్, బాల్ద సిద్ధులు, కవిత, సునీత, కళ్యాణి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి ఊరేస్తూ, కూలీలకు ఉపాధిని దూరం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం







**బీబీనగర్ ఏప్రిల్ 16. (అఖండభూమి న్యూస్):** వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఊరి వేస్తూ, కార్మికుల పోట్టగొడుతున్నాడని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ఆరోపించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని మొద్దుంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన పరిస్థితులలో మార్పు తీసుకువచ్చి, రెండు పూటలా తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, కూలీలు తింటున్న కంచాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం గుంజుకుంటున్నట్లు ప్రవర్తిస్తుందని చెప్పారు. కాయకష్టం చేసిన 200 రూపాయల కూలి రాణి ఉపాధి హామీ పథకంలో అనేక రకాలైన జీవోలను తీసుకువచ్చి, కార్మికులను కష్టాలపాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ కేవైసీ విధానం తీసుకురావడం వలన పని ప్రదేశంలో చరవానిలలో తగిన సాంకేతిక పరిజ్ఞానం పనిచేయకపోవడంతో కూలీలు ఫోటోలు రాక ఆరోజు కూలి తీసుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు జీవోలను పేదలపై, వారి జీవిత పరిస్థితులపై అవగాహన ఉన్న ఏ ప్రభుత్వానికి కూడా ఇలాంటి విధానాలు, జీవోలను తీసుకురారని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, పాత ఉపాధి హామీ చట్టానికి కొనసాగించాలని డిమాండ్ చేశారు. నూతన జీవోలను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పరిధిలో కల్పించి, రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో సేద కోసం టెంట్లు, త్రాగడానికి నీరు, అత్యవసర వైద్యం కోసం వైద్య పరికరాలు, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల ముందు ఏప్రిల్ 20 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, కార్మికులు మట్ట పద్మ, వెంకటమ్మ, అంజమ్మ, మానస, సిలివేరు మంజుల, కవిత, గోరుగంటి అరుణ, కృష్ణవేణి, పద్మ, లలిత, గుండు యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సీబీఎస్సీ ఫలితాల్లో పొన్నపల్లి ఐ డి పి ఎస్ విద్యార్థులు ప్రతిభ



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పొన్నపల్లి ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. యరగళ్ళ కీర్తి 95 శాతం, నాగుల నిహారిక 94 శాతం , తురిమెళ్ళ ప్రవీణ 94%, తూనుగుంట్ల ఈశ్వర్ చరణ్ 92% చొప్పున మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల చైర్మన్ పైనం ఏడుకొండలు రెడ్డి విద్యార్థిని, విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ టీఎస్ జిఎం రామరాజు మాట్లాడుతూ డిపిఎస్ నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడంతో పాటు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాలలో విద్యా ప్రమాణాలను స్పష్టం చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఐఐటి ,నీట్ ,ఐపీ ఎం ఏ టి ప్రాముఖ్యత, కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న శిక్షణ గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. చదువుతోపాటు విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో క్రీడల పట్ల శిక్షణ కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణి వర్మ, డైరెక్టర్ సుధా మాధవి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సరమండ, దద్దుగల లో సీజనల్ వ్యాధులపై అవగాహన సిహెచ్ఓ ఆదిలక్ష్మి





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ లోవచ్చే వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సి హెచ్ ఓ ఆదిలక్ష్మి అన్నారు. గురువారం మండలంలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో గల శరభన్నపాలెం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో సరమండ దద్దుగలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి మాస్ పేపర్ క్లీనింగ్ నిర్వహించి జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు అవసరమైన సేవలు అందించి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య పై విద్యను బోధించి చిరు వ్యాధులతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సేవలు అందించారు అలాగే స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు పంపిణీ చేసి ఆరోగ్యం పై పలు విషయాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎం విజయభారతి రాణి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఆశా కార్యకర్తలు వరలక్ష్మి సీతమ్మ వెంకటలక్ష్మి బంగారి తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం





**గుంతకల్ ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** గుంతకల్ నారాయణ జూనియర్ కాలేజీ నందు విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరంలో విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రూపా అనే విద్యార్థి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ ర్యాంకు డిస్ట్రిక్ట్ ఫస్ట్ ర్యాంకర్ గా నారాయణ కాలేజీ విద్యార్థిగా ప్రభంజనం సృష్టించింది అలాగే పల్లవి 465 మార్కులు, నుస్రత్ 465, సోమదేవ్ 424, ఎస్ ఎండి నోమన్ 464 మార్కులు, ఎస్ఎండీ ఆకిఫ్ 464 మార్కులు, అలాగే రెండవ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న విద్యార్థులు జాహ్నవి 1000 మార్కులకు గాను 988 మార్కులు మరియు థౌసిఫ్ 988మార్కులు సాధించడం జరిగింది గుంతకల్ పట్టణంలో అత్యధిక మార్కుల సాధించిన కళాశాలగా నారాయణ జూనియర్ కళాశాల పేరు పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ బాలన్న పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపకులతో కలిసి కేకు కటింగ్ చేసి బాణసంచా కాలుస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు అలాగే విద్యార్థుల కు వారి తల్లిదండ్రులు కు అధ్యాపకులకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయం మరమ్మతులకు చర్యలు



**నాతవరం ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** నాతవరం శాఖా గ్రంథాలయం శిధిలావస్థకు చేరింది. దీంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మరమ్మత్తులకు చర్యలు చేపట్టారు. ఈ మేరకు గురువారం పంచాయతీరాజ్ శాఖ ఏఈ పీ.వెంకటేశ్వరమ్మ, ఎస్ఐ వై.తారకేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ శిధిలావస్థకు చేరిన గ్రంధాలయాన్ని పరిశీలించి కొలతలు తీసుకున్నారు. ప్రతిపాదనలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని పీఆర్ ఏఈ తెలిపారు.

# మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**యర్రగొండపాలెం ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్ 2025/2026 ఒకేషనల్ ఫలితాల్లో యర్రగొండపాలెం మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభకనబరిచారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడారు.బి అజిత్ 485/500 గ్రూప్ ఎంపి హెచ్ డబ్ల్యు గ్రూపులో, ఏ మణికంఠ 484/500 ఎం.ఎల్.టి గ్రూపులో, ఎం శివలక్ష్మి బాయి 479/500 ఎల్ ఎం ఈ డి గ్రూప్ లో, ద్వితీయ సంవత్సరంలో బి నయోమి 961/1000 ఎంపి హెచ్ డబ్ల్యు గ్రూపులో, వి శైలజ బాయి 954/1000 ఎల్ఎంఈడి గ్రూపులో, ఎం సాలీబాయి 944/1000 ఎం ఎల్ టి గ్రూప్ లో మార్కులతో ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# కలెక్టర్ ను భేటీ అయిన మంద మరియబాబు



**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతను మంద మరియబాబు(సార్డ్స్) భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ మంద మరియా బాబు (సార్డ్స్ ఎన్ జి ఓ)మాట్లాడుతూ తాను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ గా గత 5సంవత్సరలు గా పనిచేస్తున్నారని,ఎస్సీ ఎస్టీ సమస్యలపై గ్రౌండ్ లెవెల్ లో అనేక సమస్యలపై అవగాహన కలిగి,ఉన్న విధానాన్ని బట్టి కలెక్టర్ అనేక సమస్యల గురించి వివరించారు.ఎర్రగొండపాలెం పుల్లలచెరువు మండలాలలో ఎస్సీ ఎస్టీ సమస్యలు,మంచినీటి వసతి, భూ సమస్యలు,ఒంటరి మహిళ పెన్షన్,వికలాంగుల పెన్షన్,ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారం,ఎస్సీ ఎస్టీ స్మశానాల ఏర్పాటు,పాలు సమస్యలపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ సునీతను కోరారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం సాధించింది. జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి ధరణి మరియు కే సాయి ధరణి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు. జి పూజిత, టి నవనీత్ కుమార్, ఎస్ అలీషా, పాల్ చక్రధర్ 465 మార్కులు సాధించారు. ఎస్ వెంకట పవన్ జి నాగేశ్వర్ కె విష్ణువర్ధన్ పి సునందన 464 మార్కులు సాధించారు. మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్ ఫౌజియ సయ్యద్ సన 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించారు. కే వెంకట బిందుప్రియ 449 మార్కులు అలాగే ఎం రిజ్వానా, ఎన్ బాల మౌనిక, పి అర్షియా 448 మార్కులు సాధించారు. మొత్తం మీద 14 మంది విద్యార్థులు 445 మార్కులు పైగా సాధించారు. జూనియర్ ఎం ఇ సి విభాగంలో 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచారు. మరియు లిఖిత 494 కావ్య కుసుమ 492 సంకీర్తన, చరణ్ 491 మార్కులు సాధించారు.మొత్తం మీద ఐదు మంది విద్యార్థులు 490 పైగా మార్కులు సాధించారు జూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను అత్యధికంగా మయేషా తబసుమ్, కుముదిత 493 మార్కులు సాధించి స్టేట్ టాపర్లు గా నిలిచారు. వివేక్ 486 మార్కులు సాధించారు. మొత్తం మీద నలుగురు విద్యార్థులు 480 మార్కులు పైగా సాధించారు. సీనియర్స్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి పూజిత , ధరణి లక్ష్మి 989 మార్కులు, డి భాను 987, జి తన్మయి రెడ్డి 986, ఎస్.అస్వక్ 985, ఎస్ అబ్దుల్ వహీద్, వి వెంకట నాగ తేజ,సి మధుసాహితి 982 మార్కులు సాధించారు. మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రమ్షియా 985, బి మౌనిక 982, కే సురేష్ 979, ఎస్ ఆయేషా 978, ధనుష్క 976 మార్కులు సాధించారు. మొత్తం మీద 970 కి పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్ పి ఉత్తేజ్ 965, ఎస్ రోషిని 954 మార్కులు సాధించారు. సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను జ.ా.= గాయత్రి 950 మార్కులు సాధించారు. ఈ విధంగా అత్యధిక మార్కులకై కృషి చేసిన విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను, నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు.మా కళాశాల పై నమ్మకంతో విద్యార్థులను చూపించిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అందరూ మంచి మార్కులతో విజయం సాధించారని అన్నారు.ప్రతియేటా మమ్మల్ని ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.నంద్యాల పట్టణ ప్రజల సహకారంతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధిస్తూ ఉండడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు.మా కళాశాలకు సేకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పై పార్లమెంట్ లో దుమ్ము లేపిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి స్పీచ్...!!

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు....!!**

**భారత దేశంలోని మహిళా స్వయం సహకార సంఘాలలో ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువ....!!**

**దివంగత ఎన్.టీ.ఆర్,సీ.ఎం నారా.చంద్రబాబు మహిళలకు ఇచ్చిన గొప్పదనాన్ని పార్లమెంట్ లో వినిపించిన నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి...!!**




**నందికొట్కూరు ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లు పై పార్లమెంట్ లో గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,టీ.డీ.పీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి.శబరి ప్రసంగం అదుర్స్ అనిపించింది.తెలుగుదేశం పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని,భారత దేశంలోని మహిళా స్వయం సహకార సంఘాలలో ఎక్కువ ఆంధ్రప్రదేశ్ లోనే ఉన్నాయని అన్నారు.నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పార్లమెంట్ లో వివరిస్తూ,టీ.డీ.పీ వ్యవస్థాపకులు,దివంగత ముఖ్యమంత్రి నందమూరి.తారక రామారావు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీఠ వేసి అధికారంలో రాజకీయ భాగస్వాములుగా చేసి మహిళలు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ఘనత టీ.డీ.పీకే దక్కిందన్నారు.పార్లమెంట్ లో నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి మహిళా రిజర్వేషన్ బిల్లుపై13 నిముషాల ప్రసంగం ఇలా ఉంది.నేను తెలుగుదేశం పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాను.మా సరస్వతి జ్ఞానం,మా లక్ష్మి సమృద్ధి.గురువారం ఈ బిల్లుతో మన ప్రధానమంత్రి నరేంద్ర.మోదీ మన మహిళల్లో ప్రతి దేవతను మేల్కొలిపారు.అంతే కాకుండా దేశానికి నాయకత్వం వహించడానికి స్వేచ్ఛను ఇచ్చారు.అది కూడా నిజమైన,చాలా అర్థవంతమైన మార్గంలో మా తెలుగుదేశం పార్టీ పుట్టుక చాలా కీలక సమయంలో ఉంది.పేదరికం,అవినీతి కూడా అత్యున్నత స్థాయిలో ఉన్న సమయం,మూడున్నర దశాబ్దాల దుష్పరిపాలన,దీని తరువాత కేంద్రంలో రాష్ట్రాలలో తన గొంతును వినిపించిన టీ.డీ.పీ వ్యవస్థాపకులు నందమూరి.తారక రామారావు మాత్రమే దీని తరువాత మొదటి ప్రసంగం,రాజకీయ ప్రసంగంలో ఒక మహిళా ప్రధాని పాలించే దేశంలో మహిళలు సురక్షితంగా లేకపోవడం అవమానం కాదా అని చెప్పారు.? మహిళా నేతృత్వ అభివృద్ధి దృష్టి ఇది తెలుగుదేశం పార్టీ యొక్క వారసత్వం,ఒక పార్టీ ఇది సోదరీమణులు,మహిళలను ఎల్లప్పుడూ గౌరవించే పార్టీ టీ.డీ.పీ నే,ఈ మహిళా రిజర్వేషన్ బిల్ యొక్క దృష్టితో కూటమి అది సాధారణమైన దానిని నారాయణగా మారుస్తుంది.నందమూరి.తారక రామారావు 1980 ల ప్రారంభంలో తీసుకువచ్చిన సంస్కరణలు ఇప్పుడు జాతీయ విధానానికి నమూనాలుగా ఉన్నాయి.చూడండి,ఇది దశాబ్దాలుగా రోజులుగా జరుగుతోంది.ఒక చరిత్ర బీ.సీ రిజర్వేషన్,30% మహిళా రిజర్వేషన్ను ప్రకటించిన మొదటి పార్టీ టీ.డీ.పీనే అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మహిళలను విముక్తి చేసింది,వారికి స్వేచ్ఛను ఇచ్చింది,మన సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఇచ్చింది.తెలుగుదేశం పార్టీనే హిందూ వారసత్వ చట్టం1956 ప్రకారం ప్రతి మహిళకు పితృ ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయి.1980లలో జరిగిన చాలా ముఖ్యమైన పరిపాలనా నిర్ణయాలలో ఒకటి కేటాయించిన భూమి చట్టం,ఇక్కడ ప్రభుత్వం కేటాయించిన భూమి అంతా ఇది యజమాన్య హక్కులను ప్రోత్సహించింది.ఇది వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా ప్రోత్సహించింది,అలాగే గృహ హింస కూడా తగ్గింది.స్త్రీలు విద్యను అభ్యసించాలని,ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకున్న రోజులు అవి,కానీ అప్పుడు వారిని ఎగతాళి చేశారు.పెళ్లి చేసుకోమని పిల్లల్ని కనమని అడిగారు.తిరుపతిలో మొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించినది ఎన్టీఆర్ రావు శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం ఇక్కడ మహిళలు తమ కాళ్ళ మీద నిలబడవచ్చు అన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు..సైబర్ నేరాల బారిన పడవద్దు..మరియు వాట్సాప్ మరియు టెలిగ్రామ్ అప్ లలో వచ్చే ఏ.పీకె. ఫైల్స్ డౌన్లోడ్ చేయవద్దు....!!

**ఎ.టి.ఎం వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...!!**

**నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్,ఐ.పీ.ఎస్**

**నందికొట్కూరు ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,అపరిచిత వ్యక్తులు,తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని,ఎ.టి.ఎం సెంటర్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని మరియు వాట్సాప్,టెలిగ్రామ్ లలో వచ్చే ఏ.పీ.కె ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయరాదని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్,ఐ.పీ.ఎస్ నంద్యాల జిల్లా ప్రజలకు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.అత్యవసరం ఉందని(ఎక్స :-మా ఎ.టి.ఎం కార్డు పనిచేయటం లేదు,మా బంధువులు హాస్పిటల్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు అవసరం ఉన్నాయని)ఎవరైనా చెప్పి ఫోన్ పే లేదా గూగుల్ పే చేస్తాం మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు.అనుమానం వస్తే వెంటనే డయల్ -100 కి కాల్ చేయండి.అపరిచిత వ్యక్తులు ఫోన్ పే లేదా గుగూల్ పే ద్వార పంపే డబ్బు వారు సైబర్ నేరాల ద్వార పొందిన డబ్బు అయితే మీరు చట్టపరంగా ఇబ్బంది పడతారు.ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వ్యక్తులతో లేదా దొంగపని చేసిన వ్యక్తులతో లావాదేవీలు చేసిన మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడతాయి.(అనగా ఎటువంటి లావాదేవీలు మీ అకౌంటు ద్వార జరగబడవు)కావున ప్రజలందరూ ఎ.టి.ఎం ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు.వాట్సాప్ మరియు టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే ఏ.పీ.కె ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయకూడదని తద్వారా మీయొక్క మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లడమే కాకుండా మీ యొక్క వ్యక్తిగత సమాచారం కూడా ఇతరులకు వెళ్లే అవకాశం ఉంది.ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు:ఎ.టి.ఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు.తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు.పని చేయని ఎ.టి.ఎంల వద్ద అత్యవసరం ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు.మీ బ్యాంక్ వివరాలు,ఓ.టీ.పీ లు ఎవరికీ ఇవ్వొద్దు.అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి లేకుంటే డయల్100 కి కాల్ చేయండి.ఎలాంటి ఏ.పీ.కె ఫైల్స్ లను డౌన్లోడ్ చేయవద్దు అప్రమత్తంగా ఉండండి.

**నోట్ :** సైబర్ మోసం జరిగితే వెంటనే1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్కు కాల్ చేయండి లేదా ఝఝ.ఝఎవఎఎతీఝతీఅఎవ.స్త్రశీజ.అఅ? లో ఫిర్యాదు నమోదు చేయండి,అనుమానం కలిగితే అక్కడే ఉండి డయల్ 100కి ఫోన్ కాల్ చేయండి లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు గానీ,జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయంలోని ఇన్స్పెక్టర్ని సంప్రదించండి.నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి,ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐ.పీ.ఎస్ విజ్ఞప్తి చేశారు.




# "గీతమాలిక" కావ్యం గ్రంధావిష్కరణ

**కవి విశ్వనాధం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు.**

**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి అధ్యక్షతన జరిగిన ప్రముఖ కవి దేవుల పల్లి విశ్వనాథం 40 వ రచన గీతమాలిక కావ్య ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య ఐతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రముఖ కవి దేవుల పల్లి వారు నిరంతర కృషీవలునిగా,నిత్యం సమాజోద్ధరణే ధ్యేయంగా మంచి మంచి కావ్యాలు రాశారనీ,ముఖ్యంగా ఈ గీతమాలిక పాఠశాలలోని విద్యార్థులకే గాక దేశభక్తి గేయాలు 50 సమాజ ప్రబోధగేయాలు 30 దాకా వున్నాయనీ ఇవి చదివి పాటల రూపేణ ప్రజలలోకి వెళితే ఎంతో చైతన్యం వస్తుందన్నారు.మరో ముఖ్య అతిథి యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలోని చిన్నారులందరూ ఈ గీతమాలిక లోని గీతాలన్నీ పాడగలగాలనీ సమాజం పై అవగాహన బాధ్యత పెంపొందించు కోవాలన్నారు.ముద్రాపకులు శ్రీ జి వి యస్ కె శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే చదవటం అలవాటు చేసుకోవాలనీ భాషపై అవగాహన పెంచుకోవాలనీ పిలుపునిచ్చారు.పుస్తకం రూపొందటానికి కవి పడే తపనే దానిలో అక్షర రూపం దాలుస్తాయనీ,దేవులపల్లి వారి రచనలు సమాజోద్ధరణకు చాలా దోహదం చేస్తాయని కొనియాడారు.మరో ముద్రాపకులు,సి ఆర్ యం టీ శ్రీ జి వి యల్ యస్ మూర్తి మాట్లాడుతూ పుస్తకాలు చదవటం ఒక కళ అనీ దానిని ఒక వ్యసనంగా చేసుకుని ప్రతీరోజూ గ్రంధాలయ పఠనం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.తమ గురువువైన విశ్వనాథం కావ్యం ముద్రణకు అవకాశం రావటం ఒక అదృష్టంగా భావిస్తున్నామనీ మండలంలోని అన్ని పాఠశాలలకూ ఈ పుస్తకాలు చేరవేసి దేశభక్తి



పెంపొందించుటకు ప్రయత్నిస్తామన్నారు.గీతమాలిక కావ్య రచయిత దేవుల పల్లి విశ్వనాథం మాట్లాడుతూ నేటి కాలంలో కవులకు సరియైన గుర్తింపు ప్రోత్సాహం కరువైందనీ,విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కంప్యూటర్ విద్య అనీ పుస్తక పఠనానికి దూరమవుతున్నారనీ,చదవటం వలన మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందన్నారు.ఒక నీతి పద్యం చెప్పిన చిన్నారి పల్లవిని ప్రత్యేకించి అభినందించారు.ప్రతీ ఒక్కరూ నీతిపద్యాలు,శతక పద్యాలు బాగా నేర్చుకోవాలన్నారు.కవి తన స్వార్థానికి గాక ఎవరికీ భయపడకుండా సమాజోద్ధరణకు ఎలుగెత్తి చాటాలన్నారు.దేశభక్తి కొరవడుతున్న నేటిరోజులలో ఈ కావ్యం చదివితే విద్యార్థుల ప్రవర్తన మారి మంచి సమాజం రూపకల్పనకు మార్గం



దొరుకుతుందన్న నమ్మకముందన్నారు.తన శిష్యుడు చిన్నవాడైనా మూర్తి ‌ఢ శాస్త్రి సోదరులు పుస్తక రూపకల్పనకు ముందుకు రావటం చాలా ఆనందంగా వుందని ఆశీస్సులు అందించారు.అంతకు ముందు కార్యక్రమంలో భాగంగా గుర్రం జాషువా,గాడేపల్లి వీర రాఘవశర్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. సమాజోద్ధారకుడు కందుకూరు వీరేశలింగం పంతులు జయంతి వేడుకలలోభాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంఘసంస్కర్తగా,కవిగా ఆయన సేవలు కొనియాడారు.అనంతరం కవి దేవుల పల్లి విశ్వనాథం,ముద్రాపకులు శాస్త్రి ‌ఢ మూర్తి సోదరులను,యంఇఓలు పూలమాలలు,శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఆంగ్ల భాషా ఉపాధ్యాయులు మధు చక్కని గాన మధుర్యంతో గీత మాలిక లోని మొదటి గేయం జయజయ ఆంధ్రజననీ ఆలపించి అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,జె వెంకటేశ్వర్లు,ఎంజే ప్రసాద్ ఉపాధ్యాయులు శాఖమూరి శ్రీనివాస్,ప్రియదర్శిని,బాలమణి,బాలిబాయి,చెన్నకేశవులు, బాదరయ్యా,సత్యనారాయణ కవులు సాహితీ వేత్తలు,విద్యావంతులు మరియు చిన్నారులు పాల్గొని జయప్రదం చేశారు.

## పదవ తరగతి సీబీఎస్సీ ఫలితాల్లో పొన్నపల్లి ఐ డి పి ఎస్ విద్యార్థులు ప్రతిభ



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఏప్రిల్ 16, అఖండ భూమి న్యూస్) ప్రభుత్వం ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పొన్నపల్లి ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. యరగళ్ళ కీర్తి 95 శాతం, నాగుల నిహారిక 94 శాతం , తురిమెళ్ళ ప్రవీణ 94%, తూనుగుంట్ల ఈశ్వర్ చరణ్ 92% చొప్పున మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల చైర్మన్ పైనం ఏడుకొండలు రెడ్డి విద్యార్థిని, విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ టీఎస్ జిఎం రామరాజు మాట్లాడుతూ డిపిఎస్ నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడంతో పాటు జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాలలో విద్యా ప్రమాణాలను స్పష్టం చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఐఐటి ,నీట్ ,ఐపీ ఎం ఏ టి ప్రాముఖ్యత, కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న శిక్షణ గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. చదువుతోపాటు విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో క్రీడల పట్ల శిక్షణ కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణి వర్మ, డైరెక్టర్ సుధా మాధవి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండలో చెరువుల స్థితిగతులపై సమగ్ర పరిశీలన

*-జలధార--జలహారతి కార్యక్రమంలో అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం*





**గొలుగొండ ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో జలధార--జలహారతి కార్యక్రమం సందర్భంగా పరిధిలోని అన్ని చెరువుల స్థితిగతులను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2026--27 సంవత్సరానికి చేపట్టవలసిన అభివృద్ధి పనులను గుర్తించి, ఎన్ఆర్జీఎస్ ద్వారా వేతన పనులు మరియు మెటీరియల్ ఆధారిత పనులుగా విభజించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్య పెంపు, కాలువల శుభ్రపరిచే పనులకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ పనుల కోసం అంచనాలు సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపనున్నట్లు పేర్కొన్నారు. జల వనరుల సంరక్షణ గ్రామీణాభివృద్ధికి కీలకమని, ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం యాజమాన్యం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇరిగేషన్ జేఈ, ఏపీఓ సూర్యామణి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కరిముల్లా ను సత్కరించిన మార్కెట్ కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు





**చిలకలూరిపేట ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుత చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ టీడీపీ కరిముల్లా ను టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమింపబడిన సందర్భంగా షేక కరిముల్లా ను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ పార్టీనాయకులు, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మరియు మార్కెట్ యార్డు ఉద్యోగస్తులు ఆత్మీయ సన్మానం చేశారు,మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో నారా చంద్రబాబునాయుడు ,లోకేష్ ఆశీస్సులతో రాష్ట్ర కార్యదర్శిగా నియమింపబడిన మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా కు మార్కెట్ యార్డులో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మార్కెట్ యార్డ్ సభ్యులు ఘనంగా సత్కరించుకోవడం జరిగింది... తెలుగుదేశం పార్టీలో ప్రత్తిపాటి ఏ పని అప్పగించిన ఎంతో కష్టమైనా సరే ఇష్టంగా పనిచేసి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా విజయం సాధించి ప్రత్తిపాటి ముందు పని వివరాలు తెలియ పరచటం ఆయన దైనందని కార్యక్రమాలలో భాగం , నియోజకవర్గంలో తనదైన శైలిలో తాను టిడిపి కరీముల్లాగా ముద్ర వేసుకొని పార్టీ కోసం ఎంతగానో కృషి చేసే నాయకుడికి ఇలా పదవులు అధిరోహించటం ఎంతో సంతోషంగా ఉందని షేక్ కరిముల్లా కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మురకొండ మల్లిబాబు , గంజి మోహన్, జానీ భాష, పిల్లి కోటేశ్వరరావు,మాధవ్ సింగ్ ,వెంకట్రావు రియాజ్,మాజీ కౌన్సిలర్ గాలం కోటి, తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంచలనం సృష్టించిన లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కాలేజి

*టౌన్ ఫస్ట్ తో పాటు డిస్ట్రిక్ట్ ఫస్ట్ ౘ స్టేట్ ర్యాంక్స్ సాధించిన లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కాలేజ్*




**ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** పట్టణం లో వొకేషనల్ విద్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన మొదటి కాలేజ్ లైఫ్ స్కిల్స్ వొకేషనల్ జూనియర్ కాలేజ్, మరోసారి తన ప్రతిభను నిరూపించింది. కాలేజ్ విద్యార్థులు జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ వొకేషనల్ గ్రూపుల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టౌన్ ఫస్ట్ తో పాటు కొన్ని గ్రూపుల్లో డిస్ట్రిక్ట్ ఫస్ట్, మరికొన్ని గ్రూపుల్లో స్టేట్ ర్యాంక్స్ సాధించారు. సీనియర్ ఇంటర్ లో ఫీఎంఔ (ఫ్) -- 962 / 1000, ాపీడణ -- 929 / 1000, జు -- 904 / 1000, మీూ -- 869 / 1000 మార్కులు జూనియర్ ఇంటర్ లో మీూ -- 488 / 500, ాపీడణ -- 484 / 500, జూజు -- 472 / 500, ఫీఎంఔ (ఫ్) -- 468 / 500, జు -- 453 / 500 తమ విద్యార్థి మార్కులు సాధించారని చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ ౘ కరెస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, ప్రిన్సిపాల్ ౘ గౌరవ అధ్యక్షులు తంగేళ్ల వెంకటేశ్వర రాజు, యాజమాన్య ప్రతినిధులు కొత్తమాసు మల్లికార్జునరావు, జుటూరి వెంకటేశ్వర్లు, రంగాపురం నాగేశ్వరరావు, కొల్లా నాగ రమేష్ , పెనుగొండ సతీష్ లు అభినందించారు. వొకేషనల్ విద్యలో నాణ్యతను అందించడం మా లక్ష్యం. టౌన్, డిస్ట్రిక్ట్, స్టేట్ స్థాయిలో మా విద్యార్థులు రాణించడం మాకు ఎంతో గర్వకారణం" అని తెలిపారు.

# చెంచు గూడేలైన ఇష్ట కామేశ్వరి,నెక్కంటి, పాలుట్లలను సందర్శించిన ఐటిడిఏ శ్రీశైలం బృందం



**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్) ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు పివిఎస్ నాయుడు, ప్రాజెక్ట్ అధికారి వారు ఇష్ట కామేశ్వరి,నెక్కంటి మరియు పాలుట్ల చెంచు గూడెం లను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ఇష్ట కామేశ్వరి చెంచు గూడెం లలోని చెంచు పెద్దలతో మాట్లాడి,వారు గూడెంలలో చాల ఇబ్బందులు ఉన్నాయని వాటిలో ముఖ్యంగా ఇండ్ల స్థలములకు సంభందించి,త్రాగు నీటి మరియు కరెంటు (సోలార్) వంటి ఇబ్బందులు చాలా సం.ల నుండి సమస్యలు ఉన్నాయని తెలిపారు.ఇష్ట కామేశ్వరి గూడెం వారు మాట్లాడుతూ మొత్తం 21 కుటుంభాలు నివాసము ఉన్నారని,కరెంటు లేని కారణంగా రాత్రి సమయములో చిరుత పులి, ఎలుగు బంట్లు వచ్చి కుక్కలను,కోళ్ళను తీసుకుపోతున్నాయని,రాత్రి వేళలో చాల ఇబ్బందిగా ఉంటుందని తెలుపారు.సోలార్ ప్లాంట్ ఉన్నది కాని అందులోని బ్యాటరీలు పనిచేయడం లేదని,స్కూల్స్ కు మరియు వైద్య శాల సంభందించి పిల్లలను ఎర్రగొండపాలెం పంపవలసి వస్తున్నదని, కొంత మంది సున్నిపెంట వెళ్తున్నారని,అత్యవసర సమయం లో ఒక్కొక్కసారి చాల ఇబ్బందిగా ఉంటుందని తెలుపదమైనది.అలాగే గూడెం లోని స్కూల్ ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలతో వారి విద్య గిరించి తల్లి తండ్రులతో మాట్లాడి అడిగి తెలుసుకోవడం జరిగింది. అక్కడ ఉన్న టీచర్ కి పిల్లల చదువు మీద శ్రద్ధ చూపాలని, తగిన సూచనలు చేయడం జరిగింది.సందర్శనలో భాగంగా నెక్కంటి చెంచు గూడెం ను సందర్శించడం జరిగింది. అక్కడ 16 కుటుంబాలు ఉన్నాయని, త్రాగు నీటి బోర్ ఉంది కాని అది అందరికి సరిపోవడం లేదని ఇంకొక బోర్ కావాలని వాటర్ ట్యాంక్ కూడా ఒక్కటి ఉన్నది మరికటి కావాలని అడగడం జరిగింది.అటవీ హక్కుల చట్టం క్రింద పొలాలు ఇచ్చి ఉన్నారని,కాని పొలాలు వేసుకోవాలంటే పందులు ఎక్కువగా వచ్చి పంటని నాశనం చేస్తున్నాయని, పొలానికి ఫెన్సింగ్ కావాలని కోరటం జరిగింది.వైద్యానికి సంభందించి ఏ ఎన్ ఎం వర్కర్ గూడెనికి రావటం లేదని,మందులు కూడా అందుబాటులో లేవని తెలుఅపదమైనదిగూడెంలో ముఖ్యంగా బోర్,స్కూల్, క్యాటిల్ షెడ్ లు,క్యాటిల్ పాండ్ లు,హ్యాండ్ బోర్ కావాలని కోరటం జరిగింది.ఎన్ ఆర్ జి ఎస్ కు సంభందించి ఉపాది పని కావాలని,పొడుపు గ్రూప్ లు కూడా పెట్టాలని కోరటం జరిగింది. సందర్శనలో భాగంగా పాలుట్ల చెంచు గూడెంను సందర్శించడం జరిగింది.మొదట స్కూల్ ని సందర్శించడం జరిగింది. స్కూల్ లోని వంట గదిని తనికి చేయడం వంటలు సరిగా చేయడం లేదని 60 మంది పిల్లలకు గాను అర కిలో కూర వండడం పై మండి పడ్డాడు, మెనూ ను అనుసరించడం లేదని స్కూల్ లోని వార్డెన్ మరియు డిప్యూటీ వార్డెన్ పనితీరుపై అసహనం వ్యక్తం చేయడం జరిగింది. స్కూల్ లోని పిల్లలతో మాట్లాడం జరగ్గా అక్కడ ఒక్కొక్క క్లాసు రూమ్ లో మూడు తరగతులను నిర్వహించడం గమనించడం జరిగింది.ప్రతి ఒక్క క్లాసు రూమ్ ని సందర్శించి మెనూ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. తరువాత టీచర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లల హాజరు ను మరియు ఉపాధ్యాయుల హాజరును తనికి చేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. వాట్సాప్ గ్రూప్ రెడీ చేసి ప్రతి రోజు పిల్లల తల్లి తండ్రులతో స్కూల్ లో జరిగే వాటి గురించి మరియు ఐ వి ఆర్ ఎస్ గురించి చెప్పడం వాటికి ఎలా సమాదానం ఇవ్వాలి అని ట్రైనింగ్ ఇచ్చి శాతంను పెంచాలాని చెప్పడం జరిగింది.అలాగే స్కూల్ లోని పరిసరాలను పరిశీలించి పూర్తి కాని బిల్డింగ్ మరియు రిపేర్ ల గురించి తెలుసుకొని వాటిని పూర్తి చేస్తామని, గ్యాస్ సమస్య ఉన్నదని చప్పగా అది కూడా తీరుస్తామని చెప్పడం జరిగింది.తదుపరి గూడెం లోని చెంచులతో ముఖా ముఖి గా మాట్లాడగా అక్కడ కరువు పనులు కావాలని, ఎస్ హెచ్ జి గ్రూప్ లు పెంచాలని చెప్పడం జరిగింది. అక్కగా పీఎం జన్ మన్ క్రింద 66 ఇల్లు మంజూరు అయ్యాయని దానిలో 23 బేస్మెంట్ లెవెల్ కు వచ్చాయని, మరో 23 మొదలు కాలేదని చెప్పగా సమస్య ఫారెస్ట్ వారు అడ్డుపడుతున్నారని చెప్పడం జరిగింది అలానే చెంచు లతో కలిసి గూడెం లో కలియ తిరుగుతూ, అందరి సమస్యలు అడుగుతూ ఉన్న తరునంలో చెంచు లు అటవీ హక్కు ల చట్టం క్రింద ఇచ్చిన భూములలో పత్తి మరియు మిర్చి పంటలు వేస్తామని నీటి సమస్య వళ్ళ పంటలు వేయటం లేదని, పొలాలలో బోర్ లు కావాలని, అలాగే పొలానికి కంచే కావాలని, గతం లో తవ్విన భావులలో పూడిక తీయించాలని చెప్పడం జరిగింది. వాటికి అధికారి వారు స్పందిస్తూ తక్షణమే వాటి పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది.

## డెకాయిట్ చిత్రానికి విశేష ప్రేక్షక ఆదరణ వచ్చింది.. శక్తి

*రాజమహేంద్రవరంలో అడవిశేష్ సందడి*



**రాజమహేంద్రవరం ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మాతగా ఈనెల 10వ తేదీన విడుదలైన డెకాయిట్ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందడం తనకు చాలా ఆనందంగా ఉందని చిత్ర హీరో అడివి శేష్ వెల్లడించారు. చిత్రం విజయ యాత్రలో భాగంగా గురువారం రాజమండ్రి విచ్చేసారు. ఈ సందర్భంగా స్థానిక షెల్టాన్లో జరిగిన మీడియా సమావేశంలో అడివి శేష్ మాట్లాడుతూ ఈ డెకాయిట్ చిత్రం తమ సినిమా కేరీర్లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ చిత్రం సక్సెస్ను ఎంజాయ్ చేస్తున్నానని, రెండు కళాశాలతో పాటు రెండు థియేటర్లలో అభిమానులను కలిసి చిత్రాన్ని వీక్షించడం తమకు చాలా ఆనందాన్ని ఇస్తుందన్నారు. గతంలో హిట్-2, మేజర్ చిత్రాలు విజయవంతమైన తరువాత కూడా మొదటిసారిగా రాజమండ్రిలోనే వేడుకలు చేసుకున్నానని, ఇప్పుడు కూడా డెకాయిట్ విజయోత్సవాలను ఇక్కడే జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు నవ్వించింది.. కవ్వించింది.. ఏడిపించింది అన్నారు. ఈ చిత్రం షూటింగ్ జరుగుతున్న గ్యాప్లో గూఢచారి చిత్రం షూటింగ్ కూడా సగానికి పైగా పూర్తయ్యిందన్నారు. తన సోదరికి అమెరికాలో కుమారుడు పుట్టాడని, కేశవ్ అని నామకరణం చేసారని, త్వరలో అను అక్కడికి వెళుతున్నట్టు తెలిపారు. ఈ చిత్ర హరి మనస్తత్వంతో తన జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనతో ఫొటోలు, సెల్ఫీలు దిగారు.

## వేసవికాలంలో చలివేంద్రాలు అభినందనీయం: పిట్టు శ్రీనివాసరెడ్డి



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** వేసవి కాలంలో ఎంతోమందికి దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని మాజీ జెడ్పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాంబట్లవారిపాలెంలో వేసవి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా ఎప్పటికప్పుడు త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాలు ఎంతో తోడ్పడతాయని గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్ల రాఘవరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆలమూరు చిరంజీవి రెడ్డి, పేరు బోయిన పూర్ణ రెడ్డి, పిట్టు జనార్దన్ రెడ్డి, శివరామ కృష్ణారెడ్డి ,నరసింహారెడ్డి, అలుమోలు సాంబిరెడ్డి, గోపిరెడ్డి ,పిట్టు శివచంద్రశేఖర్ రెడ్డి ,రత్తయ్య, శబరి , మిండాల కోటేశ్వరావు, సుబ్బారెడ్డి ,అంజిరెడ్డి ,నవీన్ రెడ్డి ,పలువురు పాల్గొన్నారు.

## వార్షిక రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**జి.మాడుగుల ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వార్షిక రుణ ప్రణాళిక లో భాగంగా యాక్షన్ ప్లాన్ కార్యక్రమం గురువారం నిర్వహించినట్టు ఏపీఎం భద్రరావు తెలిపారు. అన్యూవల్ క్రెడిట్ లింగింగ్ హుడ్ ప్లాన్ శిక్షణ కార్యక్రమం వి ఓ, ఓబీస్, సి ఆర్ పి లు ఏ పి ఎం లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే శ్యామ్ కుమార్



**తుగ్గలి, ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని పీజీ తండ పంచాయతీ పరిధిలోని చిరుతండ గ్రామంలో అభివృద్ధి పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు ఎమ్మెల్యే శ్యామ్ కుమార్. రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యుడు వెంకటపతి తిరుపాల్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.26.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిన వెంకటరాముడు, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశ్వర్లు, జొన్నగిరి బాలన్న, సర్పంచ్ మిద్దె వెంకటేష్, గిరి, గట్ల తిమ్మయ్య, చౌదరి సత్యప్రకాశ్, మిద్దె రవి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రతిభ చాటినచెయ్యేరు గ్రామానికి చెందిన విద్యార్థి తేజస్విని




**కాట్రేనికోన ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం చెయ్యేరు పంచాయతీ పరిధిలో జల్లగుంట కు చెందిన కటారి బాలరాజు కుమార్తె, కటారి తేజస్విని బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తన ప్రతిభ ను చాటింది. ద్వితీయ సంవత్సరం ఎం ఈ సి గ్రూపులో 955 మార్కులు సాధించడం గర్వకారణం అని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, పంచాయతీ డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుచెల్లి సురేష్, నడింపల్లి ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తూ రోజు చెయ్యేరు నుండి అమలాపురం కాలేజీ కి తీసుకొని వెళ్ళి న కష్టాన్ని మర్చి పోయా నని సంతోషం వ్యక్తం IIT సుబ్బరాజు, అభినందించారు. తండ్రి బాల రాజు ఎం జి చేసారు.. చదువు కొనే వారిని ప్రోత్సా హింసే పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు స్ఫూర్తి అని, అయన కు ఉమ్మడి రాష్ట్రము లో 1993 లో రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్ సాధించారని, ఆయన ను ఆదర్శం తీసుకుని చదివానని, పరీక్షల కు 20రోజులు ముందు కిచెన్ లో వంట చేస్తుండగా మూకుడి లో ఆయిల్ వంటి పై పడి పెద్ద గాయం అయ్యిందని. లేదంటే ఇంకా మంచి మార్కులు వచ్చేవని తెలుపుతూ, చార్టెడ్ అకౌంట్ కోర్స్ పూర్తి చేసి భవిష్యత్ లో గ్రూప్ 1 అధికారిగా ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యం అని తేజస్విని తెలిపింది..

## ముక్కెళ్ల మాజీ సర్పంచ్ సుజాత దంపతులకు ఘన సన్మానం




**తుగ్గలి, ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని ముక్కెళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తలారి సుజాత--రామచంద్ర దంపతులను గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ సెక్రెటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ, సుజాత గారు సర్పంచ్‌గా ఉన్న కాలంలో గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, శుచిత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ఆమె తీసుకున్న చర్యలు ఆదర్శప్రాయమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సుజాత--రామచంద్ర దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలను నాయకులు అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్ ను పరిశీలించిన చేకూరి సుబ్బారావు



**యర్రగొండపాలెం, ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ఏర్పాట్లను మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు పరిశీలించారు.గురువారం నాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూదూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవతో అందుబాటులో వచ్చిన అన్నా క్యాంటీన్ లో ప్రజలకు అందిస్తున్న భోజన సదుపాయాలను చేకూరి సుబ్బారావు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా భోజనం చేస్తున్నవారితో మాట్లాడి భోజన నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు ఆకుల రమేష్,పట్టణ టీడీపీ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున,మండల తెలుగుయువత అధ్యక్షులు తోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నశ్రీని అభినందించిన జిల్లా రవాణా శాఖ అధికారి



**కాట్రేనికోన, ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** పేదరిక కుటుంబంలో పుట్టి చదువుల్లో తనకేమీ పేదరికం లేదని నిరూపించింది ఉప్పూడి కి చెందిన ఒక బాలిక ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యధికంగా మార్కులు సాధించింది. దేగల రత్న శ్రీ. కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన రత్న శ్రీ చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాల విద్యను అభ్యసించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో 524 మార్కులు, ఇంటర్మీడియట్ లో 974 మార్కులు సాధించి ప్రతిభను కనపర్చింది. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రత్నశ్రీ ప్రతిభకు పలువురు అభినందించారు. ఇటువంటి చదువుల్లో ఆణిముత్యాలను ప్రభుత్వం గుర్తించి మరిన్ని శిఖరాలను అవరోదించేలా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు జిల్లా రవాణా శాఖ అధికారి అభినందన : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణా శాఖ అధికారి డి శ్రీనివాసరావు గురువారం రత్నశ్రీ ఇంటికొచ్చి చదువుల సరస్వతిని ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులను అభినందించారు. మరింత ప్రోత్సాహాన్ని అందించారు.

## మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**యర్రగొండపాలెం ఏప్రిల్ 16 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్ 2025/2026 ఒకేషనల్ ఫలితాల్లో యర్రగొండపాలెం మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ప్రతిభకనబరిచారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడారు.బి అజిత్ 485/500 గ్రూప్ ఎంపి హెచ్ డబ్ల్యు గ్రూపులో, ఏ మణికంఠ 484/500 ఎం.ఎల్.టి గ్రూపులో, ఎం శివలక్ష్మి బాయి 479/500 ఎల్ ఎం ఈ డి గ్రూప్ లో, ద్వితీయ సంవత్సరంలో బి నయోమి 961/1000 ఎంపి హెచ్ డబ్ల్యు గ్రూపులో, వి శైలజ బాయి 954/1000 ఎల్ఎంఈడి గ్రూపులో, ఎం సాలీబాయి 944/1000 ఎం ఎల్ టి గ్రూప్ లో మార్కులతో ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన గుంటూరు ఐ జి త్రిపాటి




**మాచవరం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్నంలోని పోలీస్ స్టేషన్ను గురువారం గుంటూరు ఐ జి త్రిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి త్రిపాఠి మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ సందర్శించామని వివిధ కేసుల విషయాలపై వివరాలు అడిగి తెలుసుకుందాం అన్నారు అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు ఆయన వెంట జిల్లా ఎస్పీ కృష్ణారావు అలాగే డిఎస్పి సిఐలు పలువురు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు ఇటీవల పిడుగురాళ్ల పట్టణంలో ఏటీఎంలో జరిగిన చోరీపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఐజి త్రిపాఠి మాట్లాడుతూ ఆ కేసులో జిల్లా ఎస్పీ చూస్తున్నారన్నారు

## సేవా కార్యక్రమాలతో ఘనంగా జ్యోతుల నవీన్ జన్మదిన వేడుకలు




**అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ ( జగ్గంపేట, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ 50వ జన్మదినం నేడు. ఈ సందర్భంగా ఆయన అభిమాని మండపాక అప్పన్న దొర శుభాకాంక్షలు తెలుపుతూ నవీన్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు 20,000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తూ వేలాది మంది గుండెల్లో దేవుడిచ్చిన అన్నగా నిలిచారని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన నవీన్ కుమార్, జిల్లా పరిషత్ శత వసంతాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి చరిత్రలో నిలిచిపోయారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో సాగుతున్న అభివృద్ధి పనులకు రథసారథిగా వ్యవహరిస్తూ, అటు పార్టీని, ఇటు నియోజకవర్గాన్ని, జిల్లాను ముందుకు నడిపిస్తున్నారని అప్పన్న దొర కొనియాడారు. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ఆయన, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా అప్పన్న దొర ఆకాంక్షించారు

## ప్రజలందరూ జనాభా నమోదులో భాగస్వాములు కావాలి



– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** జనాభా నమోదు ప్రక్రియలో భాగంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్వహిస్తున్న జనాభా నమోదు కార్యక్రమం దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. “తాను స్వయంగా నమోదు చేసుకున్నానని... ప్రజలందరూ బాధ్యతగా ముందుకు వచ్చి ఈ ప్రక్రియలో పాల్గొనాలి” అని ఎమ్మెల్యే తెలిపారు. జనాభా నమోదు ద్వారా ప్రభుత్వం ఖచ్చితమైన గణాంకాలను సేకరించి ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కలుగుతుందని ఆయన వివరించారు. “డిజిటల్ యుగానికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ స్వీయ జనాభా నమోదు విధానం ప్రజలకు ఎంతో సౌకర్యవంతమైనదన్నారు. ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు ప్రభుత్వానికి అందితే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడతాయి” అని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు స్వీయ జనాభా నమోదు పూర్తి చేసి బాధ్యతాయుత పౌరులుగా తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి 10 మొబైల్ ఫోన్లను అందజేసిన అర్బన్ సి.ఐ. పి. రమేష్



**చిలకలూరిపేట ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న మరియు చోరీకి గురైన 10 సెల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. ఈ మేరకు నేడు చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పట్టణ సీఐ పి. రమేష్ ఆధ్వర్యంలో రికవరీ చేసిన ఫోన్లను వాటి అసలు యజమానులకు అప్పగించారు. సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తింపు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు, మొబైల్ ఫోన్ల ఐ.ఎం.ఇ.ఐ నంబర్ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ ఫోన్లను ట్రాక్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. తెలిపారు. పోగొట్టుకున్న తమ విలువైన ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన పోర్టల్‌లో వివరాలను నమోదు చేయడం ద్వారా ఫోన్లను సులభంగా బ్లాక్ చేయవచ్చని మరియు రికవరీకి అవకాశం ఉంటుందని పట్టణ సీఐ పి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొన్నారు

## మాచవరంలో జనాభా గణన 2027 మొదటి ప్రక్రియ ప్రారంభం.. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మన రాష్ట్ర జనాభా గణన 2027 కార్యక్రమం మొదటి దశ శుక్రవారం నుండి ప్రారంభమవుతుందని మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు మొదటి దశగా ఇండ్ల జాబితా ఇండ్ల ఘనంగా ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు ఈ దశలో భాగంగా ప్రభుత్వం శ్రియా గణన అనగా సెల్ఫ్ ఇనుమురేషన్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచిందన్నారు ఈ సదుపాయం ద్వారా ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోనే వీలుంటుంది అన్నారు ఇలా నమోదు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకు ఉంటుందన్నారు ప్రజలు **https://se.census.gov.in** వెబ్సైట్లోకి వెళ్లి తమ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి ఇంటి జియో లోకేషన్ ఎంపిక చేసుకొని కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు మీ ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు ఎనిమిది గంటలకు క్షేత్రస్థాయిలో గృహాలు సందర్శించి నమోదు చేసిన వివరాలను వారు ధ్రువీకరిస్తారన్నారు మాచవరం మండల పరిధిలోని సమస్త ప్రజలు సులభమైన స్వీయ గణన విధానాన్ని వినియోగించుకొని తమ కుటుంబ వివరాలను సమయానికి నమోదు చేసుకోవాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థుల విశేష ప్రతిభ





**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థుల్లో విశేష ప్రతిభ కనబరిచారని రాజమహేంద్రి విద్యా సంస్థల డైరెక్టర్స్ తేతలి స్వరూప్ రెడ్డి, తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సత్యనారాయణ లు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీ.ఈ.సీ. గ్రూప్ చదువుతున్న అనసూయ రామ హర్షిని 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించి మొదటిగా నిలిచిందని, రేలంగి పద్మాక్షి 5000 మార్కులకు గాను 486 మార్కులు సాధించారని, ఎం.పీ.సీ. గ్రూప్ నుండి గుర్రం సిరి, రామోజీ హేమ నాగ శ్రీ హర్ష లు 470 మార్కులకు గాను 452 మార్కులు రెండో స్థానంలో నిలిచారని, రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలలో పాక అరుణ 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించి మొదటి స్థానంలోనూ పసలపూడి ఖ్యాతి 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కామర్స్ సబ్జెక్టులో జె జ్యోతిక మరియు జె వెంకట సిరి 100 మార్కులకు గాను 100 మార్కులు, ఎకనామిక్స్ సబ్జెక్టులో ఏ రామ హర్షిని కె.వి.వి.ఎల్ భువనేశ్వరి టి యల్ రామ పూర్ణిమ లు 100 మార్కులకు గాను 99 మార్కులు సాధించారని మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో గుర్రం సిరి 100 మార్కులకు 92 మార్కులు సాధించిందని, సివిక్స్ సబ్జెక్టులో మమత, పి. నాగేశ్వరి ఐ విజయలక్ష్మి లు 100 మార్కులు గాను 99 మార్కులు సాధించారని ఫిజిక్స్ సబ్జెక్టులో ఏ నవ్య ప్రశాంతి జి సిరి ఆర్ దేవీ హేమలత 85 మార్కులకు గాను 85 మార్కులు సాధించారని కెమిస్ట్రీ సబ్జెక్టులో రామోజు హేమ నాగ శ్రీహర్ష, అడ్డాల నవ్య ప్రశాంతి లు 85 మార్కులకు గాను 85 మార్కులు సాధించారని ఇంగ్లీషులో గుర్రం సిరి రామోజు హేమ నాగ శ్రీహర్ష 100 మార్కులకు గాను 96 మార్కులు సాధించారని తెలుగు సబ్జెక్టులో బోసా మధులత, రామోజీ హేమ నాగ శ్రీహర్ష 100 మార్కులకు గాను 100 మార్కులు సాధించారని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో కామర్ సబ్జెక్టులో పి. రమ్యశ్రీ కి 100 మార్కులకు గాను 99 మార్కులు వచ్చాయని, ఇంగ్లీషు సబ్జెక్టులో నల్లారమని, గుండ్ర నాగలక్ష్మి 100 మార్కులు గాను 92 సాధించారని, తెలుగు సబ్జెక్టులో నల్ల రమణి, గుండ్ర నాగలక్ష్మి లు 100 మార్కులు కు గాను 99 మార్కులు సాధించారని, కెమిస్ట్రీ సబ్జెక్టులో పసలపూడి ఖ్యాతి, సిరికొండ భాను సంజన, సర్వసిద్ధి జాహ్నవి, సోమల రాజరాజేశ్వరీ దేవిలు 60 మార్కులకు గాను 60 మార్కులు సాధించారని, ఫిజిక్స్ సబ్జెక్టులో ఏ. శిరీష, ఆర్. దేవీ, ఎస్. భాను సంజన, టి. మహాలక్ష్మి దుర్గ లు 60 మార్కులకు గాను 60 మార్కులు సాధించారని, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో సోమల రాజరాజేశ్వరి దేవి 75 మార్కులకు గాను 75 మార్కులు సాధించిందని, ఎకనామిక్స్ సబ్జెక్టులో ఎన్ రమణి 100 మార్కులకు గాను 98 మార్కులు సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తేతలి స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ మంచి విజయాలు సాధించిన విద్యార్థులకు అలాగే సాధించడానికి కృషిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

# పదునాలుగు ఏళ్లు దాటినా తీరని రైతుల నీటి కష్టాలు

జలసాధన సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**దేవనకొండ ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా పందికోన రిజర్వాయర్ జాతికి అంకితం చేయబడి 14 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఆయకట్టు రైతులకు సాగునీరు అందకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని కర్నూలు జిల్లా జలసాధన సమితి ధ్వజమెత్తింది. హంద్రీనీవా కాలువలో నీళ్లు పారుతున్నా, రిజర్వాయర్‌లో నీరు ఉన్నా.. పొలాలకు నీరు చేరక రైతులు విలవిలలాడుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కర్నూలు జిల్లా జలసాధన సమితి ఆధ్వర్యంలో దేవనకొండ, గోనెగండ్ల, పత్తికొండ మరియు ఆస్పరి మండలాల రైతులతో భారీ దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు శ్రీ బొజ్జ దశరథరామిరెడ్డి గారు మాట్లాడుతూ, వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, చిన్న చిన్న కాలువ పనులకు నిధులు కేటాయించకపోవడం వల్ల రైతులకు నరకయాతన మిగిలిందని విమర్శించారు.

**జలసాధన సమితి ప్రధాన డిమాండ్లు:** కుడి కాలువ కింద ఉన్న 50,000 ఎకరాలకు వెంటనే పంట కాలువలు నిర్మించి సాగునీరు అందించాలి.

కరివేముల – కప్పట్రాళ్ల మధ్య కర్నూలు-బళ్లారి రోడ్డు మార్గంలో నీటి ప్రవాహం కోసం వెంటనే కల్వర్టు నిర్మించాలి.

తెర్నేకల్లు – పాలకుర్తి మధ్య నిలిచిపోయిన ప్రధాన కాలువ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.

గోనెగండ్ల మండలంలోని ఆయకట్టు గ్రామాలకు పిల్ల కాలువలు నిర్మించి నీరు విడుదల చేయాలి.

రిజర్వాయర్ ఇన్‌లెట్ (×అశ్రీవ్) సామర్థ్యాన్ని పెంచి పూర్తి నీటిమట్టం నిర్వహించాలి.

కర్నూలు జిల్లా జలసాధన సమితి అధ్యక్షుడు శ్రీ కే శేషాద్రి రెడ్డి, కన్వీనర్ శ్రీ కాశీనాథరెడ్డి మాట్లాడుతూ, ఇరిగేషన్ అధికారులు ఏటా రివైజ్డ్ ఎస్టిమేట్స్ పంపుతున్నా ప్రభుత్వం నుండి స్పందన లేదని, ఈ నిర్లక్ష్యం వీడే వరకు రైతుల పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పందికోన రిజర్వాయర్ ఆయకట్టు సాధన సమితి కన్వీనర్ మొగతాల్ అరుణ్ కుమార్, అలారుదిన్నె నారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆదోని రీజియన్ కన్వీనర్ కె. వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు ప్రకటించారు.

# చెంచు గూడేలైన ఇష్ట కామేశ్వరి,నెక్కంటి పాలుట్లలను సందర్శించిన ఐటిడిఏ శ్రీశైలం బృందం



**యర్రగొండపాలెం, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్ సి ఇంచార్జ్):గురువారం నాడు పివిఎస్ నాయుడు, ప్రాజెక్ట్ అధికారి వారు ఇష్ట కామేశ్వరి,నెక్కంటి మరియు పాలుట్ల చెంచు గూడెం లను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ఇష్ట కామేశ్వరి చెంచు గూడెం లలోని చెంచు పెద్దలతో మాట్లాడి,వారు గూడెంలలో చాల ఇబ్బందులు ఉన్నాయని వాటిలో ముఖ్యంగా ఇండ్ల స్థలములకు సంభందించి,త్రాగు నీటి మరియు కరెంటు (సోలార్) వంటి ఇబ్బందులు చాలా సం.ల నుండి సమస్యలు ఉన్నాయని తెలిపారు.ఇష్ట కామేశ్వరి గూడెం వారు మాట్లాడుతూ మొత్తం 21 కుటుంభాలు నివాసము ఉన్నారని,కరెంటు లేని కారణంగా రాత్రి సమయములో చిరుత పులి, ఎలుగు బంట్లు వచ్చి కుక్కలను,కోళ్ళను తీసుకుపోతున్నాయని,రాత్రి వేళలో చాల ఇబ్బందిగా ఉంటుందని తెలుపారు.సోలార్ ప్లాంట్ ఉన్నది కాని అందులోని బ్యాటరీలు పనిచేయడం లేదని,స్కూల్స్ కు మరియు వైద్య శాల సంభందించి పిల్లలను ఎర్రగొండపాలెం పంపవలసి వస్తున్నదని, కొంత మంది సున్నిపెంట వెళ్తున్నారని,అత్యవసర సమయం లో ఒక్కొక్కసారి చాల ఇబ్బందిగా ఉంటుందని తెలుపదమైనది.అలాగే గూడెం లోని స్కూల్ ను సందర్శించి అక్కడ ఉన్న పిల్లలతో వారి విద్య గిరించి తల్లి తండ్రులతో మాట్లాడి అడిగి తెలుసుకోవడం జరిగింది. అక్కడ ఉన్న టీచర్ కి పిల్లల చదువు మీద శ్రద్ద చూపాలని, తగిన సూచనలు చేయడం జరిగింది.సందర్శనలో భాగంగా నెక్కంటి చెంచు గూడెం ను సందర్శించడం జరిగింది. అక్కడ 16 కుటుంబాలు ఉన్నాయని, త్రాగు నీటి బోర్ ఉంది కాని అది అందరికి సరిపోవడం లేదని ఇంకొక బోర్ కావాలని వాటర్ ట్యాంక్ కూడా ఒక్కటి ఉన్నది మరికటి కావాలని అడగడం జరిగింది.అటవీ హక్కుల చట్టం క్రింద పొలాలు ఇచ్చి ఉన్నారని,కాని పొలాలు వేసుకోవాలంటే పందులు ఎక్కువగా వచ్చి పంటని నాశనం చేస్తున్నాయని, పొలానికి ఫెన్సింగ్ కావాలని కోరటం జరిగింది.వైద్యానికి సంభందించి ఏ ఎన్ ఎం వర్కర్ గూడెనికి రావటం లేదని,మందులు కూడా అందుబాటులో లేవని తెలుఅపదమైనదిగూడెంలో ముఖ్యంగా బోర్,స్కూల్, క్యాటిల్ షెడ్ లు,క్యాటిల్ పాండ్ లు,హ్యాండ్ బోర్ కావాలని కోరటం జరిగింది.ఎన్ ఆర్ జి ఎస్ కు సంభందించి ఉపాది పని కావాలని,పొడుపు గ్రూప్ లు కూడా పెట్టాలని కోరటం జరిగింది. సందర్శనలో భాగంగా పాలుట్ల చెంచు గూడెంను సందర్శించడం జరిగింది.మొదట స్కూల్ ని సందర్శించడం జరిగింది. స్కూల్ లోని వంట గదిని తనికి చేయడం వంటలు సరిగా చేయడం లేదని 60 మంది పిల్లలకు గాను అర కిలో కూర వండడం పై మండి పడ్డాడు, మెనూ ను అనుసరించడం లేదని స్కూల్ లోని వార్డెన్ మరియు డిప్యూటీ వార్డెన్ పనితీరుపై అసహనం వ్యక్తం చేయడం జరిగింది. స్కూల్ లోని పిల్లలతో మాట్లాడం జరగ్గా అక్కడ ఒక్కొక్క క్లాసు రూమ్ లో మూడు తరగతులను నిర్వహించడం గమనించడం జరిగింది.ప్రతి ఒక్క క్లాసు రూమ్ ని సందర్శించి మెనూ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. తరువాత టీచర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లల హాజరు ను మరియు ఉపాధ్యాయుల హాజరును తనికి చేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. వాట్సాప్ గ్రూప్ రెడీ చేసి ప్రతి రోజు పిల్లల తల్లి తండ్రులతో స్కూల్ లో జరిగే వాటి గురించి మరియు ఐ వి ఆర్ ఎస్ గురించి చెప్పడం వాటికి ఎలా సమాదానం ఇవ్వాలి అని ట్రైనింగ్ ఇచ్చి శాతంను పెంచాలాని చెప్పడం జరిగింది.అలాగే స్కూల్ లోని పరిసరాలను పరిశీలించి పూర్తి కాని బిల్డింగ్ మరియు రిపేర్ ల గురించి తెలుసుకొని వాటిని పూర్తి చేస్తామని, గ్యాస్ సమస్య ఉన్నదని చప్పగా అది కూడా తీరుస్తామని చెప్పడం జరిగింది.తదుపరి గూడెం లోని చెంచులతో ముఖా ముఖి గా మాట్లాడగా అక్కడ కరువు పనులు కావాలని, ఎస్ హెచ్ జి గ్రూప్ లు పెంచాలని చెప్పడం జరిగింది. అక్కగా పీఎం జన్ మన్ క్రింద 66 ఇల్లు మంజూరు అయ్యాయని దానిలో 23 బేస్మెంట్ లెవెల్ కు వచ్చాయని, మరో 23 మొదలు కాలేదని చెప్పగా సమస్య ఫారెస్ట్ వారు అడ్డుపడుతున్నారని చెప్పడం జరిగింది అలానే చెంచు లతో కలిసి గూడెం లో కలియ తిరుగుతూ, అందరి సమస్యలు అడుగుతూ ఉన్న తరునంలో చెంచు లు అటవీ హక్కు ల చట్టం క్రింద ఇచ్చిన భూములలో పత్తి మరియు మిర్చి పంటలు వేస్తామని నీటి సమస్య వళ్ళ పంటలు వేయటం లేదని, పొలాలలో బోర్ లు కావాలని, అలాగే పొలానికి కంచే కావాలని, గతం లో తవ్విన భావులలో పూడిక తీయించాలని చెప్పడం జరిగింది. వాటికి అధికారి వారు స్పందిస్తూ తక్షణమే వాటి పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగింది.

## జింక్ ఫుడ్ వల్ల లేని పోనీ ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి: సూపర్వైజర్ ధనలక్ష్మి




**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఊబకాయం మధుమేహం గుండె జబ్బులు జీర్ణ సమస్యలు , కిడ్నీ సమస్యలు వంటి రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. గురువారం గుల్లపల్లి రజక పేట అంగన్వాడి కేంద్రంలో స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జింక్ ఫుడ్ వల్ల డిప్రెషన్, చిరాకు, పిల్లల్లో ఎదుగుదల లోపం, రోగ నిరోధక శక్తి తగ్గటం, చాక్లెట్లు కూల్డ్రింక్స్ వల్ల దంత సమస్యలు, నూనె పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల మొటిమలు, జిడ్డు చర్మం, పోషకాలు లోపం వండి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆమె వివరించారు. పిల్లలు, పెద్దవాళ్లు ఎక్కువగా ఉడికించిన, వేపించిన ఉప్పు పదార్థాలు తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు. చిన్నప్పటినుండే పిల్లలకు ఆహారపు అలవాట్లు నేర్పించడం చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు, బాలింతలు, గర్భవతులు, అంగన్వాడీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డలకు సరైన ఆహారం అందించాలి

ఇంచార్జి ఐసిడీఎస్ పి ఓ సత్యవతి.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీ కేంద్రాలలో తల్లి బిడ్డలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించటం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు కలిగి మెరుగైన ఆరోగ్యం పొందగలరని ఇంచార్జి ఐసిడిఎస్ పి ఓ సత్యవతి అన్నారు. పోషణ పక్వాడ లో భాగంగా కొయ్యూరు మండల పరిధిలో ఉన్న శరభన్నపాలెం, నడింపాలెం సెక్టార్ పరిధిలో పి.మాకవరం సచివాలయాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి పి ఓ మాట్లాడుతూ తల్లి మరియు బిడ్డకు సరైన పోషకాహారం అందించటం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం , పుట్టిన మొదటి వెయ్యి రోజుల్లో పిల్లల మెదడు అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ద పెట్టడం ఎంతైనా అవసరం అని తెలిపారు. పిల్లలు ఫోన్లు మరియు టీవీలకు అలవాటు పడకుండా చూడడం లో తల్లిదండ్రులు బాధ్యత పై అవగాహన కల్పించడం కోసం సమావేశంలో తెలియజేశారు. పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య పై ఏయే రకాలకు తెలపాలి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు,బాలింతలు,బి పి సి సోమశేఖర్,సూపర్వైజర్లు రామలక్ష్మి, బాలమణి ,కార్యకర్తలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హిట్ తర్వాత కూడా రిస్క్.. టాలీవుడ్ హీరో డిఫరెంట్ గేమ్ ప్లాన్!



టాలీవుడ్‌లో కొత్త తరహా కెరీర్ ప్లానింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యంగ్ హీరోల్లో సంగీత్ శోభన్ పేరు ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. సాధారణంగా ఎవరైనా ఒకటి రెండు హిట్స్ కొట్టిన తర్వాత స్టార్ డైరెక్టర్లతో పనిచేయాలని అనుకుంటారు. కానీ సంగీత్ మాత్రం అందుకు విరుద్ధంగా, డెబ్యూ డైరెక్టర్లను ఎంచుకుంటూ ముందుకు సాగడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. కొత్త డైరెక్టర్లతోనే! తాజాగా రాకాస మూవీతో హిట్ అందుకున్న సంగీత్, ఇప్పటికే మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ లాంటి సినిమాలతో తన కామెడీ టైమింగ్‌ను నిరూపించుకున్నాడు. ఈ సక్సెస్‌ల తర్వాత కూడా సేఫ్ గేమ్ ఆడకుండా, కొత్త టాలెంట్‌కు అవకాశం ఇస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించడం అతని కెరీర్‌లో ప్రత్యేకతగా కనిపిస్తోంది. ఇప్పుడు మరోసారి డెబ్యూ డైరెక్టర్ ప్రణయ్ తోనే కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా ఈ ట్రెండ్‌ను కంటిన్యూ చేస్తున్నాడు సంగీత్. ప్రణయ్ గతంలో ప్రభాస్ సాహో సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్ గానూ, మ్యాడ్ ఫ్రాంచైజ్ సినిమాలకు అడిషనల్ స్క్రీన్ ప్లే రైటర్ గానూ వర్క్ చేశాడు. సాధారణంగా యంగ్ హీరోలు హిట్ తర్వాత తమ మార్కెట్‌ను పెంచుకునే దిశగా పెద్ద డైరెక్టర్లతో పనిచేయడానికి ప్రయత్నిస్తారు. ఒక విధంగా దాన్ని సేఫ్ స్ట్రాటజీగా కూడా భావిస్తారు. కానీ సంగీత్ మాత్రం రిస్క్ తీసుకుంటూ తన ధైర్యాన్ని చూపిస్తున్నాడు. కొత్త డైరెక్టర్లతో పని చేయడమనేది ఒకవైపు అనిశ్చితి ఉన్న ప్రయాణం. స్క్రిప్ట్, టేకింగ్, ఎగ్జిక్యూషన్.. ఇవన్నీ కొత్తవాళ్ల చేతుల్లో ఉండటం వల్ల ఫలితం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. అయినప్పటికీ ఇప్పటివరకు అతను తీసుకున్న నిర్ణయాలు మాత్రం ఫలితాలను ఇచ్చినట్టే కనిపిస్తున్నాయి. కొత్త డైరెక్టర్లతో పని చేయడం అంటే రిస్క్ అనిపించినా, అదే సమయంలో కొత్త ఐడియాలు, ఫ్రెష్ నేరేషన్ స్టైల్, అన్‌ప్రెడిక్టబుల్ ఎంటర్టైన్మెంట్‌ను కూడా తీసుకురావచ్చు. సంగీత్ కెరీర్‌లో ఇప్పటివరకు చూసుకుంటే, ఈ రిస్క్ అతనికి రివార్డ్‌గా మారింది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్‌లో అతనికి పెరిగిన ఫాలోయింగ్ దీనికి ఉదాహరణగా చెప్పొచ్చు. ఇంకా ఒక ఆసక్తికర అంశం ఏమిటంటే, సంగీత్ ఎంచుకుంటున్న కథలు మరియు డైరెక్టర్లు అతని ఇమేజ్‌ను ఒకే జానర్‌లో బంధించకుండా, విభిన్న దిశల్లో తీసుకెళ్తున్నాయి. కామెడీ నుంచి యాక్షన్ కామెడీ వైపు అతను తీసుకుంటున్న అడుగులు కూడా ఈ స్ట్రాటజీలో భాగంగానే కనిపిస్తున్నాయి. ఇది లాంగ్ టర్మ్‌లో అతనికి వెర్సటైల్ హీరోగా గుర్తింపు తెచ్చే అవకాశముంది. అయితే, ఈ ప్రయాణం ఎప్పటికీ ఇలాగే సాఫీగా సాగుతుందా అనేది చూడాల్సిన విషయం. ప్రతి రిస్క్ సక్సెస్ అవుతుందనే గ్యారెంటీ ఉండదు. ఒకటి రెండు ఫెయిల్యూర్స్ వచ్చినప్పుడు ఈ స్ట్రాటజీపై ప్రశ్నలు రావడం సహజం. అయినప్పటికీ, ప్రస్తుతానికి మాత్రం సంగీత్ తన నిర్ణయాలతో ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ, కొత్త మార్గాన్ని సృష్టిస్తున్నాడు.

# ‘అత్తారింటికి దారేది’ నుంచి ‘జన నాయకన్’ వరకు.. థియేటర్లలోకి రాకముందే నెట్టింట ప్రత్యక్షమైన సినిమాలివే!



సినిమా అంటే వందలాది మంది కళాకారుల కష్టం, కోట్ల రూపాయల పెట్టుబడి. ఒక చిత్రాన్ని వెండితెరపై చూసి ప్రేక్షకులు పులకించిపోవాలని ప్రతి దర్శకుడు, నిర్మాత కోరుకుంటారు. కానీ గత కొంతకాలంగా పైరసీ మహమ్మారి ఇండియన్ చిత్ర పరిశ్రమను పట్టి పీడిస్తున్న సంగతి తెలిసిందే. ఒకవైపు పెరసీ వెబ్‌సైట్‌లను ప్రభుత్వం బ్లాక్ చేస్తున్న కూడా మళ్లీ కొత్తవి పుట్టుకొస్తున్నాయి. అయితే సినిమా విడుదలవ్వక ముందే పూర్తి స్థాయి హెచ్‌డి (ఎణ) కాపీలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్షమవ్వడం ప్రస్తుతం ఇండస్ట్రీని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల దళపతి విజయ్ చిత్రం ‘జన నాయకన్’(ఝఋఋ ఛీఋఋఙ్ఘఅ) విషయంలో జరిగిన లీకేజీ ఈ చర్చను మళ్ళీ తెరపైకి తెచ్చింది. విడుదల తేదీ కూడా ఖరారు కాకముందే ఈ సినిమా ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవ్వడం అందరినీ షాక్‌కు గురిచేయడమే కాకుండా అందరిని ఆలోచనలో పడేసింది. ఒక అగ్ర హీరో సినిమా పరిస్థితే ఇలా ఉంటే చిన్న సినిమాల పరిస్థితి ఇంకెంతా దారుణంగా ఉంటుందనే ప్రశ్నలు వస్తున్నాయి. అయితే గతంలో తెలుగు పరిశ్రమ కూడా పరిశ్రమ కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంది. ఇక విడుదలకు ముందే లీక్ అయిన సినిమాలు ఏంటి అనేవి చూసుకుంటే.!

**1. అత్తారింటికి దారేది (2013)**

పవన్ కళ్యాణ్ -- త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రంపై అప్పట్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, సినిమా విడుదలకు కొద్ది రోజుల ముందే సగం సినిమా, ఆ తర్వాత దాదాపు పూర్తి సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. ఎడిటింగ్ విభాగంలోని ఒక అసిస్టెంట్ ద్వారా ఈ లీక్ జరిగినట్లు విచారణలో తేలింది. అయినప్పటికీ, పవన్ కళ్యాణ్ స్టార్ పవర్ మరియు కంటెంట్ బాగుండటంతో ఈ సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది.

**2. ట్యాక్సీవాలా (2018)**

విజయ్ దేవరకొండ నటించిన ఈ చిత్రం విడుదలకు కొన్ని నెలల ముందే విజువల్ ఎఫెక్ట్స్ (ఎఖీశ) పూర్తి కాకుండానే ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. గ్రాఫిక్స్ కోసం వాడిన గ్రీన్ స్క్రీన్లు అలాగే కనిపిస్తున్నప్పటికీ జనం ఆ కాపీని చూశారు. దీంతో మేకర్స్ మళ్ళీ వర్క్ చేసి, కొత్తగా చిత్రాన్ని విడుదల చేసి విజయం సాధించారు.

**3. గీత గోవిందం (2018)**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న నటించిన ఈ చిత్రం కూడా విడుదలకు ముందే లీక్ బారిన పడింది. తొలుత కొన్ని సీన్లు, ఆ తర్వాత దాదాపు పూర్తి సినిమా బయటకొచ్చింది. డిజిటల్ స్క్రీనింగ్ లేదా డిస్ట్రిబ్యూషన్ కాపీల ద్వారా ఇది జరిగి ఉండవచ్చని భావించారు. కానీ యూత్ ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసేందుకే మొగ్గు చూపడంతో ఇది బ్లాక్ బస్టర్ అయ్యింది.

**4. సికిందర్ (2025)**

సల్మాన్ ఖాన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వస్తున్న ‘సికిందర్’ సినిమా కూడా లీక్ వార్తల్లో నిలిచింది. ఈ సినిమా థియేట్రికల్ విడుదలకు ముందే హెచ్‌డి వెర్షన్ ఆన్‌లైన్‌లో వచ్చిందని, అందులో విఎఫ్ఎక్స్ వర్క్ ఇంకా పూర్తి కాలేదని సమాచారం.

**5. శంకర్ దాదా వీదీదూ (2004)**

మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ చిత్రం డిజిటల్ యుగానికి ముందే పైరసీ కోరల్లో చిక్కుకుంది. అప్పట్లో సిడి/డివిడిల రూపంలో సినిమాలోని కొన్ని కీలక భాగాలు విడుదలకు ముందే బయటకు వచ్చాయి. అయినా మెగాస్టార్ మ్యాజిక్ బాక్సాఫీస్ వద్ద పనిచేసి సినిమాను సూపర్ హిట్ చేసింది.

బాహుబలి : రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం బాహుబలి సినిమా నుంచి కూడా కొన్ని సన్నివేశాలు విడుదలకు ముందు లీక్ అయ్యాయి అయితే అవి సినిమాను ఏమాత్రం ఎఫెక్ట్ చేయలేకపోయాయి.

**ఇతర భాషా చిత్రాలు**

విశ్వరూపం (2013): కమల్ హాసన్ నటించిన ఈ సినిమా తమిళనాడులో వివాదాల వల్ల ఆలస్యమవడంతో పైరేటెడ్ వెర్షన్లు బయటకొచ్చాయి.

ప్రేమమ్ (2015): మలయాళంలో కల్ట్ క్లాసిక్ అయిన ఈ సినిమా క్లైమాక్స్ భాగం విడుదలకు ముందే లీక్ అయ్యింది.

ఉడ్తా పంజాబ్ (2016): సెన్సార్ బోర్డుకు సమర్పించిన కాపీ నుంచి ఈ సినిమా లీక్ అయినట్లు అప్పట్లో పెద్ద దుమారం రేగింది.

పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, లీకేజీలు కేవలం బయటి వ్యక్తుల ద్వారా కాకుండా సినిమా తయారీ ప్రక్రియలో ఉండే లూప్‌హోల్స్ వల్లే జరుగుతున్నాయి అనేది కొందరి వాదన. ముఖ్యంగా ఎడిటింగ్ రూమ్స్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ స్టూడియోల నుంచి కాపీలు తీయడం. విజువల్ ఎఫెక్ట్స్ (ఎఖీశ) కోసం వేర్వేరు సంస్థలకు డేటాను పంపినప్పుడు భద్రతా లోపాలు తలెత్తడం. సెన్సార్ బోర్డు లేదా డిస్ట్రిబ్యూషన్ కోసం పంపే స్క్రీనర్ కాపీలు దుర్వినియోగం అవ్వడం లాంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అయితే ఇలాంటి చర్యలు మళ్లి పునరవృతం కాకుండా చిత్ర పరిశ్రమ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు.




# పవన్ కొత్త సినిమాలు.. అసలేం జరుగుతోంది?

**అయితే అదే సమయంలో ఆయన కొత్త సినిమాలపై రకరకాల ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.**

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొత్త సినిమాలపై మరోసారి చర్చ మొదలైంది. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పాలనలో బిజీగా ఉంటూనే, మరోవైపు పెండింగ్‌లో ఉన్న సినిమా ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. అయితే అదే సమయంలో ఆయన కొత్త సినిమాలపై రకరకాల ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం రాజకీయ బాధ్యతలతో బిజీగా ఉన్నందున కొత్త సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని పవన్ బృందం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. అయినప్పటికీ, ఆయన తదుపరి ప్రాజెక్టులపై రూమర్స్ మాత్రం ఆగడం లేదు. ముఖ్యంగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజీ సీక్వెల్ పై కొత్త వార్తలు వినిపిస్తున్నాయి. ఆ చిత్రానికి ప్రీక్వెల్ రాబోతోందని, దానికి ఓజాస్ గంభీర అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని టాక్ నడుస్తోంది. ఆ ప్రచారంపై పవన్ కు సన్నిహిత వర్గాలను సంప్రదించగా, ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఓజీ ప్రీక్వెల్ మాత్రమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా లైన్ లో ఉన్నాయని సమాచారం. దర్శకుడు సురేందర్ రెడ్డితో చేయాల్సిన సినిమా ఇంకా పెండింగ్‌లో ఉందని, అలాగే ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం కూడా పవన్ తో టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ సంస్థల విషయానికి వస్తే, పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ తో పాటు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు సంయుక్తంగా ఆ ప్రాజెక్టులను నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారీ బడ్జెట్ తో ఆ సినిమాలు రూపొందే అవకాశముందని టాక్. అయితే అన్ని ప్రాజెక్టులపై తుది నిర్ణయం మాత్రం పవన్ కళ్యాణ్ చేతిలోనే ఉంది. ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్ గురించి సరైన సమయం వచ్చినప్పుడు అధికారికంగా ప్రకటిస్తామని పవన్ టీమ్ చెప్పినట్లు తెలుస్తోంది. తెలిపింది. ప్రస్తుతం ఆయన పూర్తిగా ప్రజా సేవపైనే దృష్టి సారించినందున, సినిమాలకు సంబంధించి ఎలాంటి ప్రకటనలు వెంటనే వచ్చే అవకాశం లేదని క్లారిటీ ఇచ్చింది. ఇకపోతే, పవన్ టీమ్ ఒక విధంగా స్పందిస్తుండగా, సన్నిహిత వర్గాలు మరోలా సంకేతాలు ఇస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అసలు ఆయన ముందుగా ఏ సినిమా పట్టాలెక్కిస్తారు? ఓజీ ప్రీక్వెల్ నిజమా? లేదా కొత్త ప్రాజెక్ట్ తో సర్‌ప్రైజ్ ఇస్తారా? అన్న చర్చలు కొనసాగుతున్నాయి. మొత్తానికి, పవన్ కళ్యాణ్ సినిమాలపై స్పష్టత రాకపోయినా, వార్తలు మాత్రం ఊపందుకున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఊహాగానాలకు తెరపడే అవకాశం కనిపించడం లేదు. దీంతో పవర్ స్టార్ తదుపరి నిర్ణయం ఏమిటన్న దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

# ఘట్టమనేని వారసుడి డెబ్యూ టీజర్.. యాక్టింగ్ ఎలా ఉందంటే..




ప్రముఖ ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. దివంగత నటుడు కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న చిత్రం శ్రీనివాస మంగాపురం. తాజాగా ఆ సినిమా టీజర్ విడుదలై సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సోషల్ మీడియాలో ఆకట్టుకుంటూ ఫుల్ వైరల్ అవుతోంది. తన అన్న కొడుకు నటిస్తున్న డెబ్యూ మూవీ టీజర్ ను సూపర్ స్టార్ మహేష్ బాబు విడుదల చేయడం విశేషం. దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కిస్తున్న ఆ సినిమా తిరుపతి బ్యాక్ డ్రాప్ లో సాగనున్న లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. టీజర్ చూస్తుంటే కథ ప్రధానంగా హీరో శ్రీనివాస్ (జయకృష్ణ), మంగ (రాషా తడానీ) మధ్య సాగే ప్రేమకథ చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. సాదాసీదా ప్రేమకథగా మొదలై, తర్వాత తీవ్రమైన ఘర్షణలకు దారితీసే విధంగా కథ మలుపులు తిరుగుతున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ప్రేమించిన అమ్మాయి కోసం హీరో ఎదుర్కొనే సవాళ్లు, ఆమె కుటుంబంతో జరిగిన ఘర్షణలు కథలో ప్రధానంగా ఉండనున్నాయి. అయితే జయకృష్ణ నటన టీజర్ లో ఆకట్టుకునేలా ఉంది. మొదటి సినిమా అయినప్పటికీ ఎక్కడా డెబ్యూ హీరోగా అనిపించకుండా తన ఎక్స్ప్రెషన్స్ తో మెప్పించారని చెప్పాలి. యాక్షన్ సీన్స్ లోనూ, ఎమోషనల్ సన్నివేశాల్లోనూ తన టాలెంట్ తో ఆకట్టుకున్నారు జయకృష్ణ. మరోవైపు హీరోయిన్ గా పరిచయం అవుతున్న రాషా తడానీ కూడా మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంది. ఆమె ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె కావడం విశేషం. ఇక సినిమాలో విలన్ పాత్రలో సీనియర్ నటుడు మోహన్ బాబు కనిపించనున్నారు. టీజర్ లో ఆయన ఎంట్రీ పవర్ ఫుల్ గా ఉండి సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అలాగే సీనియర్ నటుడు నరేష్, నటుడు బ్రహ్మాజీ సహా పలువురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక విభాగం కూడా సినిమాకు ప్రధాన బలం కానుంది. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ అందిస్తున్న బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్ కు హైలెట్ గా నిలిచింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉండటంతో సినిమా క్వాలిటీపై మంచి నమ్మకం కలుగుతోంది. నిర్మాణ విషయానికి వస్తే.. శ్రీనివాస మంగాపురం చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మిస్తున్నారు. రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా శ్రీనివాస మంగాపురం టీజర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించింది. లవ్, ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఆ సినిమా ద్వారా జయకృష్ణ ఘట్టమనేని హీరోగా ఎలాంటి విజయాన్ని అందుకుంటారో.. శ్రీనివాస మంగాపురం ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అందాలతో అలరిస్తున్న ప్రియా ప్రకాష్



ఒక్క కన్నుగీటుతో యావత్ దేశాన్ని తన మాయలో పడేసుకున్న మలయాళ కుట్టి ప్రియా ప్రకాశ్ వారియర్, మరోసారి తన అందచందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తెలుగులో ఆశించిన స్థాయిలో హిట్లు రాకపోయినా, ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం తగ్గలేదు. తాజాగా ట్రెడిషనల్ డ్రెస్ లో అదిరిపోయే ఫోటోషూట్‌తో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది. సినిమాల కంటే సోషల్ మీడియాలోనే ఈ భామ హవా ఎక్కువగా నడుస్తోంది. ఆ విశేషాలు మీకోసం.. 3 సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్న కేరళ కుట్టి: ప్రియా ప్రకాశ్ వారియర్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది ఆమె కన్నుగీటే సీన్. ‘ఒరు ఆదర్ లవ్’ సినిమాతో ఓవర్‌నైట్ సెలబ్రిటీగా మారిపోయిన ఈ అమ్మడు, అప్పటి నుండి ఇప్పటిదాకా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా ఈ కేరళ బ్యూటీ పక్కా ట్రెడిషనల్ లుక్‌లో దర్శనమిచ్చింది. లంగా ఓణి ధరించి తనదైన శైలిలో అందాలను ఆరబోస్తూ దిగిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు “ప్రియా మళ్ళీ మాయ చేస్తోంది” అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగులో అందని అదృష్టం: వైరల్ వీడియో తెచ్చిన క్రేజ్‌తో ప్రియాకు టాలీవుడ్‌లో మంచి అవకాశాలే వచ్చాయి. నితిన్‌తో కలిసి ‘చెక్’ సినిమాలో నటించి మెప్పించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయింది. ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని మెగా మల్టీస్టారర్ మూవీ ‘బ్రో’లో కీలక పాత్ర పోషించింది. అయితే ఆ సినిమా కూడా డిజాస్టర్ కావడంతో టాలీవుడ్‌లో ప్రియాకు ఐరన్ లెగ్ అనే ముద్ర వచ్చిపడింది. దీంతో ప్రస్తుతం తెలుగులో ఈమెకు కొత్త అవకాశాలు రావడం కాస్త కష్టంగానే మారింది. తమిళ, కన్నడ సినిమాల్లో బిజీ: తెలుగులో లక్ కలిసి రాకపోయినా, ఇతర భాషల్లో మాత్రం ప్రియా అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఇటీవల తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ సరసన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంలో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. కోలీవుడ్‌లో ఈ సినిమా తన కెరీర్‌కు మంచి బ్రేక్ ఇస్తుందని ఆమె ఆశిస్తోంది. అలాగే కన్నడలో విష్ణు ప్రియ, బాలీవుడ్‌లో త్రీ మంకీస్, లవ్ హ్యాకర్స్ వంటి క్రేజీ ప్రాజెక్టులతో ఈ మలయాళ భామ బిజీగా గడుపుతోంది. సోషల్ మీడియాలో అసలైన హవా: సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా ప్రియా సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్‌గా ఉంటుంది. తన డ్యాన్స్ వీడియోలు, గ్లామరస్ ఫోటోషూట్‌లతో అభిమానులకు టచ్‌లో ఉంటుంది. తెలుగులో సరైన హిట్ పడితే మళ్ళీ ఇక్కడ పాగా వేయాలని ఈ కన్నుగీటు సుందరి ప్లాన్ చేస్తోంది. అందం, అభినయం ఉన్నా అదృష్టం కలిసి రాక ఇబ్బంది పడుతున్న ప్రియాకు ఈ కొత్త ఫోటోషూట్ ఏమైనా అవకాశాలు తెచ్చిపెడుతుందేమో చూడాలి. ఏదేమైనా తన అందాలతో కుర్రకారును అలరించడంలో ప్రియా ఎప్పుడూ ముందే ఉంటుంది!



Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559